Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 182 | హైదరాబాద్ | మంగళవారం 26 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## వడదెబ్బతో 49 మంది మృతి

మృతుల్లో నాలుగేళ్ల బాలుడు, ఆర్టీసీ కండక్టర్

ధాన్యం కొనుగోలు కేంద్రంలో కుప్పకూలి ప్రాణాలు విడిచిన రైతు

మే 25 (ప్రజాతీర్పు)

రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వడదెబ్బకు గురయ్యే వారి సంఖ్యా పెరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో 49 మంది చనిపోయారు. వరంగల్ జిల్లా బుధరావుపేటలో గుండ్రపల్లి సదయ్య (58), ధర్మారంలో అంకేశ్వరపు సమ్మక్క (70), దమ్మన్నపేటలో అనసూర్య (68), ఖిలా వరంగల్ పడమరకోటలో బొల్లం వీరమల్లు (68), మొండ్రాయిలో తండ చేరాలు (75), పుల్లయబోడులో భూక్య నరేశ్ (29), సర్వాపురానికి చెందిన మండల వీరయ్య (74) వడదెబ్బతో మృతిచెందారు. పరకాల డిపోనకు చెందిన కండక్టర్ బి.శంకర్ (48) విధుల్లో భాగంగా భద్రాచలం నుంచి పరకాల బయలుదేరి కొత్తగూడెం దాటిన తర్వాత అనిశెట్టిపల్లి వద్ద వేడిగాలితో తీవ్ర అస్వస్థతకు

- మిగతా 2వ పేజీలో



## హైదరాబాద్ మెట్రో టేక్ ఓవర్‌కి

# రూ.13,600 కోట్ల రీ ఫైనాన్సింగ్

### ఐఆర్‌ఎఫ్‌సీతో రుణ ఒప్పందం

హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక బలం

పట్టణ రవాణా విస్తరణకు దీర్ఘకాలిక నిధుల సమీకరణ



ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు నగర జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మెట్రో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రూ.13,600 కోట్ల రీఫైనాన్సింగ్ ద్వారా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని, దీని వల్ల ప్రాజెక్టు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం మరింత బలపడుతుందని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ప్రస్తుత రుణ భారం తగ్గడంతో పాటు భవిష్యత్ మెట్రో విస్తరణ ప్రణాళికలకు ఇది దోహదపడుతుందన్నారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

హైదరాబాద్ నగర పట్టణ రవాణా మౌలిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (IRFC) ద్వారా రూ.13,600 కోట్ల వర్కింగ్ కాపిటల్ రీఫైనాన్సింగ్ పొందింది. ఢిల్లీలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఈ ఒప్పందం పై ఐఆర్‌ఎఫ్‌సీ మరియు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్)లిమిటెడ్, హెచ్‌ఎమ్‌ఆర్‌ఎల్‌ల మధ్య ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐఆర్‌ఎఫ్‌సీ సీఎండీ & సీఈఓ శ్రీ మనోజ్ కుమార్ దుబే, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో

- మిగతా 2వ పేజీలో



## మళ్లీ పెట్రో మోత

పెట్రోలుపై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు

10 రోజుల్లో లీటరుపై రాష్ట్రంలో రూ.8.23, రూ.8.12 చొప్పున పెరుగుదల

రాష్ట్ర ప్రజలపై ఏడాదికి రూ.3,877 కోట్ల భారం

హైదరాబాద్, మే 25 (ప్రజాతీర్పు):

దేశంలో మళ్లీ పెట్రో మోత మోగింది. పెట్రోలుపై లీటరుకు రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 చొప్పున పెంచుతూ కేంద్ర ప్రభుత్వం సోమవారం నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి వచ్చాయి. దేశంలో ఈ నెల 15 నుంచి పెట్రో ధరలు

- మిగతా 2వ పేజీలో



## గుణపాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం

నీట్ లీక్ వ్యవహారంలో ఎన్‌టీఏపై సుప్రీం ఆగ్రహం

పర్యవేక్షణ కమిటీ సిఫార్సులేమయ్యాయని నిలదీత

దిల్లీ: వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్ ప్రశ్నపత్రం పదే పదే లీకవుతున్నా దానికి అడ్డుకట్టవేసేలా తగు చర్యలు తీసుకోకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వైఫల్యాల నుంచి జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) గుణపాఠాలు నేర్చుకోవడంలేదంటూ జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఆలోక్ అరాధే ధర్మాసనం సోమవారం మండిపడింది. గత ఏడాది జారీ చేసిన మార్గదర్శకాల అమలుతీరుపై గురువారానికల్లా అఫిడవిట్ సమర్పించాలని ఎన్‌టీఏను ఆదేశించింది. 'పేపర్ లీక్ వ్యవహారం గతంలోనూ ఈ కోర్టు వరకు వచ్చింది. అప్పట్లో

- మిగతా 2వ పేజీలో



### హైదరాబాద్‌లో

## ప్రతి ఇంటికీ 24 గంటలు తాగునీరు

అధికారంలోకి రాగానే సరఫరా చేస్తాం

24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆరే..

కాంగ్రెస్ పార్టీ నగరానికి చేసిందేమీ లేదు

గతంలో అభివృద్ధిపై మాత్రమే దృష్టి పెట్టాం

పార్టీ శ్రేణులకు తగిన అవకాశం కల్పిస్తాం

కూకట్‌పల్లి సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్, మే 25 (ప్రజాతీర్పు):

తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో తాగునీటిని ప్రతి ఇంటికి 24 గంటలు సరఫరా చేస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోత, నీటి కొరత తీవ్రంగా ఉండేదని, తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టుదలతో 24 గంటల కరెంట్‌ను హైదరాబాద్‌కు, రాష్ట్రానికి అందించామని గుర్తుచేశారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే హైదరాబాద్‌లోని ప్రతి ఇంటికీ 24 గంటలు సురక్షిత తాగునీరు అందిస్తామని తెలిపారు. దగ్గరుండి మరీ

- మిగతా 2వ పేజీలో

## డైనమిక్ లీడర్ పొన్నం



### కిందిస్థాయి నుంచి ఎదిగిన నేత

తెలంగాణ ఉద్యమంలో కీలకం

అప్పట్లో ఎంపీగా దూకుడు

ఇప్పుడు మంత్రిగా అదే పంథా

హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేస్తున్న నాయకుడు

మంత్రివర్గంలో తనదైన పాత్ర

రేవంత్ వ్యూహాలను అమలు చేస్తూ మంచిపేరు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

పొన్నం ప్రభాకర్.. తెలంగాణలోనే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయనకు అభిమానులు ఉన్నారు. తన వ్యవహార శైలితో తెలంగాణ ఉద్యమ సమయం నుంచి నేటి వరకు ఓ ప్రత్యేకమైన ట్రెండ్‌ను క్రియేట్ చేసిన నాయకుడు. విద్యార్థి ఉన్నప్పుడే ఎన్‌ఎస్‌యూఐ నుంచి ఉద్యమాలు చేస్తున్న ఆయన ఎంపీగా, మంత్రిగా ఇప్పటికీ ఉద్యమమే చేస్తున్నారు. విద్యార్థి నాయకుడిగా వారి సమస్యలపై, ఆ తర్వాత ఎంపీగా తెలంగాణ కోసం ఉద్యమించిన పొన్నం ప్రభాకర్ ఇప్పుడు తెలంగాణ బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రిగా, హైదరబాద్ నగర ఇన్‌చార్జి మంత్రిగా అభివృద్ధి కోసం ఉద్యమం చేస్తున్నారు. ఇటు బడుగు, బలహీన

- మిగతా 2వ పేజీలో



## జలాలపై రాష్ట్ర హక్కులు కాపాడుకుంటూనే వినియోగంపై దృష్టి

తెలంగాణ-కర్ణాటక సరిహద్దుల్లో బ్యారేజీ నిర్మాణంపై చర్చ

మంత్రి ఉత్తమ్‌తో కర్ణాటక మంత్రి బోసురాజు భేటీ

హైదరాబాద్, మే 25 (ప్రజాతీర్పు):

రాష్ట్ర హక్కులు కాపాడుకుంటూనే కృష్ణా జలాల వినియోగంపై దృష్టి సారిస్తామని, ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌తో

- మిగతా 2వ పేజీలో



## అంతా మీ ఆశీర్వాదమే!

### తెలంగాణ ఆడబిడ్డలతోనే మా ప్రభుత్వం ఏర్పడింది

ఇదే ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చే శక్తి మహిళలకు ఉంది

మహిళా వారోత్సవాల ప్రారంభంలో సీఎం రేవంత్‌రెడ్డి

రాష్ట్ర మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టాలనేది ప్రభుత్వ సంకల్పం

మహిళల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, సూపర్ బజార్లు

మహిళా సంఘాలు వడ్లు కొని బియ్యం ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు

2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం

### జలాలపై రాష్ట్ర హక్కులు కాపాడుకుంటూనే

# వినియోగంపై దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

కర్ణాటక చిన్ననీటి పారుదల శాఖ మంత్రి బోసురాజు భేటీ అయ్యారు. తెలంగాణ–కర్ణాటక మధ్య కృష్ణా జలాల వినియోగం, తాగు, సాగునీటి అవసరాలు, నూతన బ్యారేజీ ప్రతిపాదనపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 'రెండు రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు అనుకూలంగా ఒడంబడిక కుదుర్చుకుంటాం. భవిష్యత్‌లో అనుసరించబోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనకారిగా ఉండేలా నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణ ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను బోసురాజుకు వివరించాం. కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించాం. తెలంగాణ సాగునీటి, తాగునీటి హక్కుల పరిరక్షణ, భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధివిధానాలపై ప్రాథమిక చర్చలు చేశాం. అంతర్రాష్ట్ర సమన్వయంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందు పెట్టాం. రెండు రాష్ట్రాల మధ్యన జరిగిన చర్చలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించి సమష్టి నిర్ణయం తీసుకుంటాం' అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

**'బ్యారేజీతో జూరాలకు ప్రవాహాలు రావు'**

తెలంగాణ–కర్ణాటక సరిహద్దుల్లో కొత్త బ్యారేజీ నిర్మాణంతో నదికి వరదలు తగ్గుముఖం పట్టాక దిగువకు వచ్చే ప్రవాహాలు రావని ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజాప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రతినిధులతో జరిగిన భేటీ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు పలు సందేహాలు లేవనెత్తినట్లు సమాచారం. ఇప్పటికే వేసవిలో జూరాల దిగువన తాగునీటి సమస్య ఏర్పడుతోందని, ఈ కొత్త బ్యారేజీతో ఎగువ నుంచి జూరాలకు వచ్చే ఆ కాస్త నీరు తగ్గిపోతాయని వారు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీనిపై మరింత చర్చిద్దామని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నట్లు సమాచారం.

# గుణపాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం

(మొదటి పేజీ తరువాయి)

ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ పలు సిఫార్సులు చేసింది. వాటిని ఎన్‌టీఏ ఆమోదించింది. అయినా గుణపాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం. కమిటీ సూచనల అమలుకు ఏం చర్యలు తీసుకున్నారో తెలియజేయండి' అని ధర్మాసనం పేర్కొంది. అఖిల భారత వైద్య సంఘం సమాఖ్య (ఎఫ్ఏఐఎంఏ) దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్రం, ఎన్‌టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది. పేపర్ లీక్‌పై ఇప్పటికే దాఖలైన పలు పిటిషన్లతో ఎఫ్ఏఐఎంఏ అభ్యర్థననూ జత చేసింది. ఎన్‌టీఏ ప్రక్షాళనకు తీసుకున్న చర్యలేమిటో కేంద్ర ప్రభుత్వం నియమించిన ఇస్రో మాజీ ఛైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని కమిటీ కూడా వివరించాలనీ ఆదేశించింది. ఇందుకు మూడు రోజు వ్యవధి ఇస్తూ తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. లక్షల మంది విద్యార్థుల ప్రాథమిక హక్కులను పరిరక్షించేలా ఎన్‌టీఏను పూర్తిగా ప్రక్షాళన చేయాలని, పటిష్ఠమైన, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ ద్వారా నీట్–యూజీని నిర్వహించాలని ఎఫ్ఏఐఎంఏ తన పిటిషన్‌లో విజ్ఞప్తి చేసింది. నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో ఈ నెల 12న పరీక్షను రద్దు చేశారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది.

# మళ్లీ పెట్రో మోత

(మొదటి పేజీ తరువాయి)

పెరగడం ఇది నాలుగోసారి. పెట్రోలియం డీలర్ల సంఘం గణాంకాల ప్రకారం.. తాజా పెంపుతో 10 రోజుల్లో రాష్ట్రంలో పెట్రోలుపై లీటరుకు రూ.8.23, డీజిల్‌పై రూ.8.12 పెరిగింది. అసెంబ్లీల ఎన్నికలు కాగానే ఇంధన ధరలను మోదీ ప్రభుత్వం పెంచుతోందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విమర్శించారు. పెట్రో ధరలను విడతలవారీగా పెంచడంద్వారా ప్రజలను నిశ్శబ్దంగా దోచుకుంటోందని ఆరోపించారు. మోదీని ధరల మనిషి(మెహంగాయీ మానవ్)గా ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భాజపా ఖండించింది.

**సామాన్యులపై ఆర్థికభారం..**

పెట్రోలు, డీజిల్ ధరల భారం రాష్ట్ర ప్రజలపై భారీగా పడుతోంది. తెలంగాణలో రోజుకు సగటున 60 లక్షల లీటర్ల పెట్రోలు, 70 లక్షల లీటర్ల డీజిల్‌ను విక్రయిస్తున్నారు. ఈ రెండింటిపై ధరల పెంపుతో రాష్ట్ర ప్రజలపై రాబోయే ఏడాదికి రూ.3,877 కోట్ల భారం అదనంగా పడనుంది. ఇది కాకుండా పెట్రోలు, డీజిల్ వినియోగించే ఇతర అన్నిరంగాలపై తీవ్ర ప్రభావం పడనుంది. రవాణా ఛార్జీలు పెరిగాయని నిత్యావసరాల ధరలు వ్యాపారులు పెంచే ప్రమాదముంది. ఆ ఆర్థికభారాన్ని లెక్కలోకి తీసుకుంటే సామాన్యుల జేబులు ఖాళీకానున్నాయి. వచ్చే నెలలో ఖరీఫ్ ప్రారంభం కాబోతోంది. వర్షాలు ప్రారంభం కాగానే రైతులు దుక్కులకు ట్రాక్టర్లను కిరాయికి తీసుకుంటారు.

# డైనమిక్ లీడర్ పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

వర్గాల కోసం.. అటు ఆర్టీసీ లాభాల బాటలో నడిపిస్తూ.. కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారు. ఇక విశ్వనగరమైన హైదరాబాద్ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేలా ఆయన తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలు నగర శిగలో కలికితురాయిగా మారుతున్నాయి.

**రాజకీయాల్లో ఫెయిర్‌బాండ్**

పొన్నం ప్రభాకర్ అంటేనే రాజకీయాల్లో ఫెయిర్ బాండ్. మొదటి నుంచి ఆయన నైజం అంతే. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఆయన పార్లమెంట్ వేదికగా ఎంపీలందరినీ కలుపుకొని ఉద్యమం చేశారు. తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకుంటున్న సమయంలో అధికారంలో సొంత పార్టీతోనే మా తెలంగాణ మాగ్గావాలె అని నినదించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత బీసీ సంక్షేమ, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రిగా ఆయన విపక్షాలను ముప్పుతిప్పలు పెడుతున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు ఎక్కుపెట్టడంతో ప్రస్తుత మంత్రివర్గంలో పొన్నం తర్వాత ఎవరైనా. ప్రభుత్వంపై ఏదైనా విమర్శ చేస్తే దానికి సమాధానం ఇవ్వడంలో ముందుంటారు పొన్నం ప్రభాకర్. అటు బీఆర్ఎస్..ఇటు బీజేపీలపై విమర్శల వర్షం కురిపిస్తూ రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

**ఆర్టీసీకి ఆయనో వరం...**

ఆర్టీసీ అంటే నష్టాల కుప్ప అనే అభిప్రాయం పొన్నం ప్రభాకర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టక ముందు ఉండేది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా వేసిన ఈ ముందడుగు ఇటు మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడంతో పాటు ఆర్టీసీకి జీవం పోసింది. నష్టాల రూట్లో నడుస్తున్న ఆర్టీసీ బస్సులు ఇప్పుడు లాభాల రూట్‌లో నడుస్తున్నాయి. తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను చేపట్టింది. ఇంతకాలం సంస్థ ఉద్యోగులుగా ఉన్న కార్మికులు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్న నేపథ్యంలో తెలంగాణలోని ఆర్టీసీ కార్మికులందరికీ పొన్నం ప్రభాకర్ దేవుడిలా మారారు.

**హుస్నాబాద్ మెరిసేలా..**

తనను గెలిపించిన హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ కంకణం కట్టుకున్నారు. ఇంత కాలం అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ నియోజకవర్గం రూపురేఖలు పొన్నం ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత మారనున్నాయి. గతంలో మాజీ సీఎం ఎర్రవెల్లి ఒక్క గ్రామాన్నే అభివృద్ధి చేయగా, పొన్నం మొత్తం హుస్నాబాద్ నియోజకవర్గాన్నే అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు.

# రూ.13,600 కోట్ల రీ ఫైనాన్సింగ్

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో సమర్థవంతమైన, సుస్థిరమైన మరియు ప్రజానుకూల ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉందన్నారు. దేశ ఆర్థిక వృద్ధికి హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని, నగర వేగవంతమైన అభివృద్ధికి అనుగుణంగా మెట్రో కనెక్టివిటీ విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు నగర జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మెట్రో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రూ.13,600 కోట్ల రీఫైనాన్సింగ్ ద్వారా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని, దీని వల్ల ప్రాజెక్టు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం మరింత బలపడుతుందని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ప్రస్తుత రుణ భారం తగ్గడంతో పాటు భవిష్యత్ మెట్రో విస్తరణ ప్రణాళికలకు ఇది దోహదపడుతుందన్నారు. ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్ అండ్ టీ బృందం, హెచ్ఎంఆర్ఎల్ మరియు సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివేంద్ర ప్రతాప్, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు,ప్రాయోజిత పథకాల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి శ్రీ అద్వైత్ కుమార్ సింగ్, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) ప్రతినిధి శ్రీ కె.వి.బి. రెడ్డి, సీఎఫ్‌వో శ్రీ ఏ.వి.ఆర్. శ్రీనివాస శర్మతో పాటు ఐఆర్ఎఫ్‌సీ మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. లార్సెన్ అండ్ టుబ్రో లిమిటెడ్ నుంచి ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్‌లోని 100 శాతం వాటాను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఎవీ=హా) ద్వారా తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అనంతరం ఈ రీఫైనాన్సింగ్ అమలులోకి వచ్చింది. దీంతో హైదరాబాద్ మెట్రో పూర్తిస్థాయి ప్రభుత్వ యాజమాన్యంలోని వ్యూహాత్మక ప్రజా రవాణా ఆస్తిగా మారింది. రూ.13,600 కోట్ల ఈ సౌకర్యాన్ని ప్రస్తుత రుణ బాధ్యతలైన నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లు, కమర్షియల్ పేపర్లు మరియు వర్కింగ్ కాపిటల్ రీఫైనాన్సింగ్‌కు వినియోగించనున్నారు. దీని ద్వారా ప్రస్తుత రుణదాతలకు క్రమబద్ధమైన ఎగ్జిట్ లభించడంతో పాటు ప్రాజెక్టు ఆర్థిక స్థిరత్వం గణనీయంగా మెరుగుపడనుంది. ఈ రుణాన్ని 20 సంవత్సరాల కాలపరిమితితో, త్రైమాసిక చెల్లింపుల విధానంలో రూపొందించారు. అధిక వడ్డీ రుణాలను తక్కువ వ్యయంతో కూడిన దీర్ఘకాలిక రూపాయి ఫైనాన్సింగ్‌తో భర్తీ చేస్తున్నారు. ఈ లావాదేవీకి తెలంగాణ ప్రభుత్వ నిర్బంధ మరియు కచ్చితమైన చెల్లింపు హామీ, రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ, ఆర్‌బీఐ మద్దతుతో డైరెక్ట్ డెబిట్ మాండేట్ వంటి బలమైన క్రెడిట్ ఎన్‌హాన్స్‌మెంట్ వ్యవస్థ మద్దతుగా నిలిచాయి. 69.2 కిలోమీటర్ల పొడవుతో మూడు కారిడార్లు, 57 స్టేషన్లతో నిర్మితమైన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–1 దేశంలో పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో అభివృద్ధి చేసిన అతిపెద్ద మెట్రో ప్రాజెక్టుల్లో ఒకటి. ప్రస్తుతం ఈ నెట్‌వర్క్ ద్వారా రోజుకు 5 లక్షలకు పైగా ప్రయాణికులు సేవలు పొందుతున్నారు. ఈ రీఫైనాన్సింగ్ వల్ల హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు ఆర్థిక సామర్థ్యం మరింత బలోపేతం కావడంతో పాటు కొత్త కారిడార్లు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ, చివరి మైలు కనెక్టివిటీ వంటి విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేయడానికి అవకాశం కలుగుతుంది. హైదరాబాద్ మెట్రో భవిష్యత్ విస్తరణలకు బలమైన ఆర్థిక పునాది ఏర్పరచడంలో ఈ ఒప్పందం ఒక కీలక మైలురాయిగా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. సుస్థిరమైన, సమర్థవంతమైన మరియు పర్యావరణహిత ప్రజా రవాణా వ్యవస్థ నిర్మాణంలో ఇది ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది.

### హైదరాబాద్‌లో ప్రతి ఇంటికీ

# 24 గంటలు తాగునీరు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌కు 24 గంటలు తాగునీటిని అందించే బాధ్యతను తాను తీసుకుంటానని ప్రకటించారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో కనీసం కరెంట్, నీటి సరఫరా చేయలేని దుస్థితి ఉండేదని, నీరు, కరెంటు కోసం ధర్నాలు, నిరసన కార్యక్రమాలు జరిగే పేర్కొన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పట్టుదలతో 24 గంటల కరెంటు అందించారని చెప్పారు. ప్రతి ఇంటి కీ పైప్‌లైన్‌తో మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించామని తెలిపారు. రానున్న బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో హైదరాబాద్‌కు కచ్చితంగా 24 గంటలు తాగునీరు అందిస్తామని స్పష్టంచేశారు. రాష్ట్రానికి 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరేనని, తిరిగి హైదరాబాద్‌కు 24 గంటల కరెంట్ ఇచ్చేది కూడా కేసీఆరేనని తెలిపారు. సోమవారం కూకట్‌పల్లిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో స్పెష ల్ ఇంటెన్సీవ్ రివిజన్ (ఎస్ఐఆర్) పైన కేటీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఏ ఒక్కరి ఓటు కూడా పో కుండా ప్రజలకు అండగా ఉండాలని కోరారు. దీనికోసం ప్రతి బూత్ నుంచి తగిన ప్రణాళికతో ముందుకు పోవాలని సూచించారు.

**అడ్డగోలు హామీలతో అన్ని వర్గాలకు మోసం**

అసెంబ్లీ ఎన్నికలప్పుడు అడ్డగోలుగా హా మీలు ఇచ్చి ప్రతి వర్గాన్ని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని కేటీఆర్ విమర్శించారు. పెన్షన్ల నుంచి మొదలుకొని మహిళలకు రూ.2,500 వరకు ప్రతి ఒక్క వర్గానికి.. హా మీలు ఇచ్చి మోసం చేసింది కాంగ్రెస్ అని ఆరోపించారు. ఈ రెండున్నరేండ్ల పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగరానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వా త కూడా ఈ నగరానికి ఒక్కటంటే ఒక్క రూ పాయి కూడా అదనంగా ఖర్చు చేయలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో నిర్మించిన అనేక ఫ్లైఓవర్ల నుంచి మొదలుకొని టిమ్స్ ఆసుపత్రుల దాకా ప్రతి ఒక్క టి తామే నిర్మించామని, వాటి రిబ్బన్ కట్ చేస్తూ రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండున్నరేండ్లలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని, ఒకవేళ హైదరాబాద్‌లో ఒక్క డబు ల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించినట్టు నిరూపించినా రాజకీయ సన్యాసం చేస్తానని సవాలు విసిరారు. కాంగ్రెస్ పాలన గురించి అవగాహన ఉన్న కారణంతోనే హైదరాబాద్ ప్రజ లు ఆ పార్టీకి ఒక్క సీటూ ఇవ్వలేదని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తి గా కాంగ్రెస్ వల్లే దెబ్బతిన్నదని, దీంతోని లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు, సెంట్రింగ్ కార్మికులకు ఉపాధి లభించకుం డా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ, సెంట్రింగ్ కార్మికుల కోసం బీమాతోపాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తామని తెలిపారు. తమ పదేండ్ల పాలనలో అభివృద్ధే లక్ష్యంగా తదేక దీక్షతో పనిచేశామని, ఈసారి అధికారంలోకి వచ్చి న తర్వాత కష్టకాలంలో పార్టీ వెంట ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను, నాయకుడిని గుర్తుంచుకొని తగిన అవకాశాలు కల్పిస్తామని భరో సా ఇచ్చారు. ఈసారి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డిజిటల్ రూపంలోనే నిర్వహించబోతున్నదని, సభ్యత్వ నమోదుకు సంబం ధించిన కార్యక్రమం, కమిటీల ఏర్పాటు దాదాపు 50 నుంచి 60 రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదు కు పార్టీ తరఫున కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

# వడదెబ్బతో 49 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

గురయ్యాడు. ఆర్టీసీ డ్రైవర్, ప్రయాణికులు కొత్తగూడెం ఆస్పత్రికి తరలిస్తుండగానే ప్రాణం కోల్పోయాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నగరంపల్లిలో గొర్రెలకాపరి కోడారి సాంబయ్య(52), అంకుషాపూర్‌లో వ్యవసాయ కూలీ మహమ్మద్ సైద్‌ఖాన్ (42), జనగామ జిల్లా రంగరాయగూడెంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో అదే గ్రామానికి చెందిన రైతు నెలమంచ ఎలేందర్‌రెడ్డి (39) ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురై చనిపోయాడు. శివునిపల్లికి చెందిన పిట్టల శంకర్––రవళి దంపతుల కుమారుడు అక్షిత్ (4) ఎండ తీవ్రతతో మృతి చెందాడు. ఘన్‌పూర్‌లో తాటికొండ నర్సమ్మ(65), కామారపు విజయ్ (60), వరంగల్ జిల్లా ఇటుకాలపల్లిలో కూలీ నైనబోయిన రాజు(44) హనుమకొండ జిల్లా నీరుకుళ్లలో మేస్త్రీ వద్ద పనిచేసే కూలీ వడదెబ్బతో చనిపోయాడు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెయింటర్ కొమిరె రమేశ్ (39), బైపాస్‌రోడ్డులో ఉండే యాచకుడు షేక్ లతీఫ్ (50), ములుగుకు చెందిన బీజేపీ నేత అన్నపురెడ్డి ప్రమోద్‌రెడ్డి (49), కమలాపురంలో అన్నపు రెడ్డి లక్ష్మీబాయి (80), తిరువాయిపేట వెంకటరమణ (48), తాడి సత్యవతి (80) వడదెబ్బతో చనిపోయారు. నిజామాబాద్ జిల్లా అంజుమాన్ ఫారమ్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పదారి గంగన్న (40), బౌరంపేటలో రైతు రమేశ్ (42), ఉమ్మడి కరీంనగర్ జిల్లా..జగిత్యాలలో గొల్లపల్లి శివప్రసాద్‌గౌడ్ (50), రామడుగులో లక్ష్మీరాజం (48), గోపాల్‌రావుపేటలో షేర్ల నరేశ్ (30), ఘన్ముక్కులలో బొంగోని రాజవీరు (65), జమ్మికుంటలో దాసారపు కాంతమ్మ (59), సుల్తానాబాద్‌లో తోడేటి లక్ష్మి (44), వెన్నంపల్లిలో ఉపాధి కూలీ గోస్నకల గట్టయ్య (52), రామగుండంలో కుమార్ (40), యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరులో సుంకరి భాగ్యమ్మ (79), పెద్దగూడెంలో కౌలు రైతు కాకారం ధర్మారెడ్డి (70), తోపుచర్లలో వేముల సైదమ్మ (42), మంచిర్యాల జిల్లా జన్నారంలో యాట ఇందయ్య (60), మైలారంలో బర్ల బుచ్చయ్య (71), చెన్నూర్‌లో తోగటి అశోక్ (46), సీసీసీ రిటైర్‌మెంట్ కాలనీలో ఆటో డ్రైవర్ రెడ్డిమల్ల లక్ష్మణ్ (49), నర్సింగపూర్‌లో సిడం వెంకటేశ్(33), ఆదిలాబాద్ జిల్లా గిమ్మలో బోనగిరి లస్మన్న(70), సిద్దిపేట జిల్లా తెల్లపలుగు తండాకు చెందిన బానోతు సంగ్లనాయక్(65) చనిపోయారు. భద్రాద్రి జిల్లాలోని చలమప్పగూడెంలో వ్యవసాయ పనులకు వెళ్లిన బండారు నాగమణి (40), అశ్వారావుపేటలో బోగి మంగ (62), జగన్నాథపురంలో ముత్తిని నర్సింహారావు (70), టేకులచెరువులో దుర్గమ్మ (56), ఖమ్మం జిల్లా పెనుబల్లిలో ఉస్మాన్ (54), నారపునేనిపల్లిలో మంచికంటి విజయ(80), దారేడులో కూలీ షేక్ ఇమామ్ (45) వడదెబ్బతో మృతి చెందారు.

# అంతా మీ ఆశీర్వాదమే!

**ఆడబిడ్డలతోనే మా ప్రభుత్వం ఏర్పడింది.. మళ్లీ అధికారంలోకి తెచ్చే శక్తి మహిళలకు ఉంది**

- 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి
- మంత్రి సీతక్కకు, ఎమ్మెల్యే రాగమయికి చీరలు బహూకరణ

హైదరాబాద్: తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తమ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మళ్లీ ఈ సర్కార్‌ను అధికారంలోకి తీసుకువచ్చే శక్తి మహిళలకు ఉందని అన్నారు. రాష్ట్ర మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని, మారుమూల గ్రామాల్లోని మహిళలు కూడా ఆర్థికంగా నిలబడాలన్నదే తమ ప్రయత్నమని చెప్పారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని అన్నారు. 'మహిళలు ఆర్థికంగా నిలబడితే కుటుంబం నిలబడుతుంది.. కుటుంబం నిలబడితే గ్రామం బలపడుతుంది, గ్రామం బలపడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడు రాష్ట్రం ఆర్థికంగా నిలబడుతుంది. ఈ దిశలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది..' అని అన్నారు. సోమవారం సచివాలయంలో..ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా..8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి సీఎం స్విచ్ నొక్కి వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**మహిళల ఆర్థిక బలోపేతానికి కీలక నిర్ణయాలు**

'రాష్ట్ర వ్యాప్తంగా రూ.800 కోట్లతో 8 వేల మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశాం. ఈ మేరకు ప్రభుత్వం దేశంలోనే ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ విధంగా మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాం. మహిళా సంఘాలకు మరిన్ని ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) మహిళలను పారిశ్రామిక రంగంలోకి తీసుకురావడంలో భాగంగా మహిళల ఆధ్వర్యంలో రైస్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఇందుకోసం అవసరమైన భూమి, బ్యాంకు రుణాలు, ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుంది. మహిళా సంఘాలు మండలాల్లో గోడౌన్లు, లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవాలి. వీటి కోసం వంద ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైస్ మిల్లులు, గోడౌన్ల కోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ ఏర్పాటు చేసి కావాల్సిన రుణాలను మంజూరు చేస్తాం. అలాగే మహిళా సంఘాలతో మహిళా శక్తి సూపర్ బజార్లు కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేస్తాం. ఈ బజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటాదారుగా ఉంటుంది. వీటిల్లో నాణ్యమైన వస్తువులు దొరికేలా చూడాలి. పట్టణ ప్రాంతాల్లో వీటి కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకు లీజుకు ఇస్తాం. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బజార్లుగా తయారు కావాలి. డీమార్ట్, బిగ్ బజార్‌ల కంటే బెస్ట్‌గా మహిళా శక్తి సూపర్ బజార్లు ఉండాలి..' అని సీఎం అన్నారు.

**5వ తేదీన మహిళలకు మరో 553 బస్సులు**

'మహిళలను బస్సుల యజమానులను చేయాలని వెయ్యి బస్సులు కొనుగోలు చేసి ఆర?టసీకి అద్దెకు ఇచ్చాం. అదే విధంగా జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా సంఘాల ద్వారా నడిచే మరో 553 బస్సులను ప్రారంభిస్తున్నాం.

భవిష్యత్తులో మిల్లుల గోడౌన్లలో ధాన్యం నిల్వలు పెట్టం. మహిళా ఎస్‌హెచ్‌జీలు వడ్లు కొనుగోలు చేసి బియ్యం ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఆడబిడ్డలు ప్రతి గింజకు జవాబుదారిగా ఉంటారు.

**రూ.10 లక్షల వరకు బ్యాంక్ లింకేజీ రుణాలు**

సోలార్ ఎనర్జీ అనగానే అదానీ, అంబానీ గుర్తుకు వస్తారు. అలాంటిది రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను మహిళా సంఘాలతో ఏర్పాటు చేయిస్తోంది. రిలయన్స్ వాళ్లు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాన్ని కూడా మహిళా స్వయం సహాయ సంఘాలతో చేయిస్తున్నాం. మహిళలకు సంబంధించి రూ. 5 లక్షల వరకున్న బ్యాంక్ లింకేజీ లోన్లను రూ.10 లక్షలకు పెంచుతున్నాం. మహిళలు తాము తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లించి ముందుకు వెళ్తున్నారు. లోన్లు తీసుకున్న వ్యాపారులు మాత్రం ఎగ్గొట్టి పారిపోతున్నారు..' అని ముఖ్యమంత్రి అన్నారు.

**చిలుక పచ్చ రంగులో ఇందిరమ్మ చీరలు**

'రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డకు సారెలా చీరలు అందజేసింది. గతంలో ఇచ్చిన చీరలు పంట పొలాల్లో పిట్టలను కొట్టడానికి ఉపయోగించారు. ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తాం. చిలుక పచ్చ రంగులో కొత్త డిజైన్‌లో ఇందిరమ్మ చీరలు ఇవ్వబోతున్నాం. అన్నదమ్ములు కొందరు ఇంట్లో నుంచి చెల్లెళ్లను వెళ్లగొడుతున్నారు. ఈ మధ్య రాజకీయాల్లో కొందరు చెల్లెళ్లను బయటకు వెళ్లగొడితే బయటకు వెళ్లి ఎలా శాపనార్థాలు పెడుతున్నారో చూస్తున్నాం..' అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు ఇచ్చే ఇందిరమ్మ చీరల డిజైన్లను ముఖ్యమంత్రి విడుదల చేశారు. మహిళా వారోత్సవాల పురస్కరించుకుని మంత్రి సీతక్కకు, ఎమ్మెల్యే మట్టా రాగమయికి సీఎం చీరలు బహూకరించారు.

**మహిళా సమాఖ్యలతో ముఖాముఖి**

వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా పలు జిల్లాల మహిళా సమాఖ్యలతో రేవంత్ ముఖాముఖిలో పాల్గొన్నారు. నారాయణపేట మహిళా సమాఖ్య సభ్యులు పెట్రోల్ బంక్ ద్వారా తాము ఇప్పటివరకు రూ.27 లక్షలు సంపాదించామంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా బ్యాంకులకు వందకు వంద శాతం రీపేమెంట్ చేసిన నిర్మల్ జిల్లా సమాఖ్య పరిధిలోని సంఘాలను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. మెయిన్ రోడ్డులో వారికి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మహిళా శక్తి భవనాల వర్చువల్ ప్రారంభం తర్వాత.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఆయా భవనాలకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. స్థానికులతో కలిసి అధికారులు పనులు మొదలుపెట్టారు.



# జిపి కార్యదర్శులు ఇష్ట రాజ్యం

- విధుల్లో నిర్లక్ష్యం ప్రజల నుండి డబ్బులు వసూలు
- ఇంటి పర్మిషన్ కోసం లంచం డిమాండ్
- ఇంత జరుగుతున్న పట్టించుకోని జిల్లా అధికార యంత్రం

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 25**

గ్రామపంచాయతీలో 15 ఆర్థిక సంఘం నిధులను నిబంధనలకు విరుద్ధంగా మళ్లించడం. చేయని పనులకు నకిలీ బిల్లు సృష్టించడం వంటి ఉదాంతాలు జిల్లాలో కలకలం రేపుతున్నాయి. నిర్మల్ జిల్లాలో ఇళ్ల నిన్న నిర్మాణ ని అనుమతులు,?యుటేషన్లవ్యవహారంలో నిబంధనలు ఉల్లంఘించిన పంచాయతీ,కార్యదర్శులపైన,సస్పెన్షన్ వేటుపడింది. పారిశుద్ధ్యన్ని కొందరు గాలికీవదిలేసి,జిల్లాలోని పలుమండలాల,పరిధిలోని,గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న జూనియర్ కార్యదర్శులు నకిలీ బిల్లులు సృష్టించి నిధులు విడ్రా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.కొన్ని మండలాల్లో అక్రమ లేఅవుట్లు, ఇళ్లకు నంబర్లు కేటాయించి ఈజీఎస్ పనుల్లో అలసత్వం, వహిస్తున్నారు.క్షేత్రస్థాయికి వెళ్లకుండానే. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం, డైలీ శానిటైజేషన్ రిపోర్ట్ యాప్ తీసుకొచ్చింది. పంచాయతీ కార్యదర్శులు నిత్యం పనులను ఈ యాప్ లో వివరాలు నమోదు చేయాలి.అంతేకాకుండా విధులకు హాజరైనట్లు యాప్ లో ఫోటో తీసుకోవాలి.అయితే ఈ రెండు విషయాల్లోనూ కొందరు కార్యదర్శులు, నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయికి వెళ్లకుండానే పనుల వివరాలు ఇష్టం వచ్చినట్లు నమోదు చేస్తున్నారు.ఉదయం 10 గంటలలోపు ముఖ గుర్తింపు హాజరు విధానంలో అక్రమాలకు పాల్పడుతున్నారు.ఇలా అక్రమాలకు పాల్పడిన కార్యదర్శులకు మెమోలు జారీ చేయడం జరిగింది.కొంతమంది కార్యదర్శులకు సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది. ఎన్ని జరుగుతున్నప్పటికీ జిల్లా అధికార యంత్రాంగం వీరీపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలు నివసిస్తున్నటువంటి ప్రజలు గ్రామ కార్యదర్శుల పై జిల్లా అధికారులు వీరీపైన చర్యలు తీసుకోవాలని వివిధ మండల గ్రామ పంచాయతీలు పరిధిలోని ప్రజలు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# పెంకు కార్మికుల వేతన పెంపుదలకై పోరాడుదాం:

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) మే25**

బయ్యారం. మహబూబాబాద్ జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో పనిచేస్తున్న పెంకు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి సరైన వేతనాలు అందించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంకు కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మికులు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ వారికి తగిన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ఆదాయం లేక అనేక కుటుంబాలు దినదిన గండంగా జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. కార్మికులకు తాగునీటి సౌకర్యం, అవసరమైన మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కూడా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికుల పిల్లలు విద్యకు దూరమవుతున్న పరిస్థితులు నెలకొన్నాయని, పేదరికంతో చాలామంది కుటుంబాలు ఒకపూట తిని మరోపూట పస్తులు ఉండే పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. పెంకు కార్మికుల వేతనాలను తక్షణమే పెంచి, వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, సాంబయ్య, తోలం శ్రీను, రాధక్క, పాష, లక్ష్మ, రామచంద్రు, గణేష్ పాల్గొన్నారు.



# నగరం నుండి డంప్ యార్డ్ తొలగించాలి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 25**

గడిచిన కొన్ని సంవత్సరాలుగా డంప్ యార్డ్ తో కరీంనగర్ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఈ సమస్య ను పరిష్కరించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతూ సిపిఐ సిపిఎం బిఆర్ఎస్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతలు సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయా పార్టీల నేతలు కసిరెడ్డి సురేందర్ రెడ్డి గుడి కందుల సత్యం జంగిలి ఐలందర్ యాదవ్ జిందం ప్రసాద్ కొక్కిరాల సత్యారావు ప్రజావాణిలో ( ఎస్ఈ ) రాజ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో డంప్ యార్డ్ పొగ వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని వారు విమర్శించారు.అధికారంలోకి రాగానే డంప్ యార్డ్ సమస్య పరిష్కారిస్తామని చెప్పి ఎన్నికల్లో మాట ఇచ్చి ఇప్పుడు మాట మార్చడం సరైశీది కాదన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో కోట్ల రూపాయలు డంప్ యార్డ్ పరిష్కారం కోసం నిధులు కేటాయించుకుని వృధా చేశారని,అయినా సమస్య పరిష్కరించలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డశీపు యార్డ్ పరిశీలించి పరిష్కారిస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఒక కుప్ప కూడా తీసివేయలేని దుస్థితి నెలకొన్నదని అన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని స్వయాన డంపుయార్డ్ కు తీసుకెళ్లి చూపించినా నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని ఆరోపించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప డంపింగ్ యార్డ్ సమస్య తీరడం లేదని వెంటనే డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కాగా వినతి పత్రం స్వీకరించిన అధికారులు స్పందిస్తూ ఆరు నెలల్లో డంప్ యార్డును కరీంనగర్ నుండి తరలిస్తామని, విలీన గ్రామాల నుండి ట్రాక్టర్ ల ద్వారా వచ్చే చెత్తను కూడా ఆ విలీన గ్రామాల్లోనే డంపు చేస్తామనిహామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. సిపిఐ నాయకులు పైడిపల్లి రాజు న్యాలపట్ల రాజు బీర్ల పద్మ కొట్టే అంజలి మామిడిపల్లి హేమంత్ సిపిఎం నాయకులు పున్నం రవి వినయ్ రోహిత్ పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి...





## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 26.**

బీజేపీపై కేటీఆర్, హరీష్ రావు, జీవన్ రెడ్డిలు ఎందుకు మాట్లాడంలేదు..? ధాన్యం, మక్కజొన్నల కొనుగోలుపై కేంద్రం ఎందుకు స్పందించడం లేదు.. ? కేంద్ర ప్రభుత్వంపెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనె తగ్గించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడి పాలిట శాపంగా మారాయని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప పేద ప్రజల సంక్షేమం ఏనాడు పట్టించుకోవడంలేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి మోడి పెట్రోల్, డీజిల్ ధరల విషయం మాట్లాడలేదని అన్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు, కేరళ మరియు పచ్చిమబెంగాల్ ఎన్నికల పూర్తి అయిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని మంత్రి ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం దేశ ప్రజలు ఎవ్వరు విలాసవంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిందని దీని అర్థం మన దేశ ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని భావించవచ్చని మంత్రి అడ్లూరి అన్నారు. రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతున్న మోడి మాత్రం నిద్ర లేవడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రాష్టంలో ప్రధాన ప్రతిపక్షంగాఉన్న బీఆర్ఎస్ పార్టీ నరేంద్ర మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, జీవన్రెడ్డిలు ఎందుకు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడం లేదని మంత్రి ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు బండి భగీరథ్ అంశంపై ఎందుకు బీఆర్ఎస్ నాయకులు నోరు మెదపడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మీద ఉన్న దృష్టి ధాన్యం కొనుగోలు, మక్కల కొనుగోలుపై లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రైతుల వద్ద నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పంటల వడ్లు కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోఉన్న ఎఫ్ సీ ఐ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం సేకరించడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మిగిలిన లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు తగ్గించాలని రాష్టంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన మక్కలతో పాటు ఎఫ్ సీ ఐ ద్వార బియ్యం సేకరించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల మున్సిపాల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మన్సూర్ , జగిత్యాల జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సెలవుల రద్దుపై సమత సైనిక్ దళ్ ఆగ్రహం

- ఉద్యోగులను బానిసల్లా చూడొద్దు
- డాక్టర్ మార్షల్ దుర్గం
- జల్ శక్తి అభియాన్ పేరుతో వేధింపులు ఆపాలని డిమాండ్

**గోదావరిఖని, మే 25,(ప్రజాతీర్పు):**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 'జల్ శక్తి అభియాన్' కార్యక్రమం పేరుతో ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తూ అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌పై సమత సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మండుతున్న ఎండల్లో సిబ్బందిని ప్రతిరోజూ 100 ఇళ్లను సందర్శించాలని ఆదేశించడం పూర్తిగా అమానవీయ చర్య అని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు ఉద్యోగులు ఎప్పుడూ సహకరిస్తారని, అయితే వారిని యంత్రాల్లా పనిచేయించాలని ఒత్తిడి తేవడం సరికాదన్నారు.పండుగలు, సెలవులు లేకుండా సిబ్బందిపై అదనపు భారం మోపడం వల్ల కుటుంబ జీవితం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరిన ఆయన, రద్దు చేసిన సెలవులను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకేసారి 100 ఇళ్లను సందర్శించాలనే నిబంధనను సడలించి, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు.ఉద్యోగుల హక్కులను కాలరాసే విధంగా ఉన్న ఈ సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని డాక్టర్ మార్షల్ దుర్గం హెచ్చరించారు.అధికారులు తక్షణమే స్పందించి సిబ్బంది పట్ల సానుకూల వైఖరి అవలంబించాలని ఆయన కోరారు.

## మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ శ్రీరాంపూర్ లోని ఆరవ డివిజన్లో చీరల పంపిణీ :

**(అరకిల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల్ మండల్) మే 25**

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ లోని ఆరవ డివిజన్ డ్వాక్రా మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి చీరలను ఆరవ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత రాజేష్ చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూప్ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు జుంజుపల్లి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

- మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 25.**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం మండలంలోని పూడూరు, డబ్బు తిమ్మయ్య పల్లి, మల్యాల మండలం తకళ్లపెల్లి, బల్వాంతపూర్, రామన్నపేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి , తహసీల్దార్ లు , ఎంపిడివోలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలే ప్రభుత్వాన్ని నియంత్రిస్తున్నాయి

- కాంపాటి పృథ్వీ, పిడిఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని కొమరారం లో నిరసన ర్యాలీ

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు ఇల్లందు) మే 25**




ఇల్లందు :తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులకు ఏమాత్రం పట్టింపు లేదని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు యదళ్ళపల్లి సావిత్రి, పి వై ఎల్ కొమరారం గ్రామ నాయకులు బాదావత్ రమేష్ అన్నారు.ద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్న నేపథ్యంలో, వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్ యూ, పి వై ఎల్, పి ఓ డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో కొమరారంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం అందరు అయిన కార్యక్రమానికి నాయకులు నాయకులు వెలుగు శాంతారావు అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు ఇచ్చే ఎలక్ట్రోరల్ బాండ్స్ కు అలవాటు పడ్డాయని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల నుండి కోట్ల రూపాయల ఫండ్స్ వసూలు చేస్తున్నాయని, ఈ క్రమంలోనే ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలే ప్రభుత్వాన్ని నియంత్రిస్తున్నాయని అన్నారు, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ప్రతి ఏటా ఇష్టారాజ్యంగా 25 నుంచి 50 శాతం ఫీజులు పెంచుతున్నాయని, జిల్లా, ప్రాంతీయ స్థాయిలో ఎంఈఓ లు, డిఈ వోలు, ఆర్ జేడీలు ప్రైవేటు విద్యాసంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తూ ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారు అని అన్నారు. ఫీజులు పెంచాలంటే తల్లిదండ్రుల అనుమతి తీసుకోవాలని, భవిష్యత్తులో తల్లిదండ్రులకు, తల్లిదండ్రుల కమిటీలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించి, చట్టం చేసి వారి అభిప్రాయాలు సేకరించాకే ఫీజులు పెంచేవెసులు బాటుకల్పించాలన్నారు. ప్రస్తుతం రాష్టంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారానికి గురి చేస్తున్నాయని పిడిఎస్ యూ, పి వై ఎల్, పి ఓ డబ్ల్యు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఫీజు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు, సీపిఐ ఎంఎల్ మాస్ లైవ్ కొమరారం గ్రామ సీనియర్ నాయకులు చిర్ర కృష్ణ, పి వై ఎల్ నాయకులు కోటి బండారి సత్యం, సీతాఫలప చార్లెస్, వెంకన్న, ఓ డబ్లు నాయకులు ముత్తక్క, యమున, కృష్ణవేణి, పి డి యస్ యూ యు నాయకులు చందావత్ శ్రావణ్, మాస్ లైన్ నాయకులు చొప్పదండి రాములు, భూక్య పాష, మంగు,సమ్మయ్య, కాంపాటి జగ్గులు, కాంపాటి వెంకన్న, తనకం సత్యం తదితరులు రులు పాల్గొన్నారు

# పరస్పర విమర్శలతో రైతు సమస్యలు పక్కదారి

- మక్కా, వడ్ల కొనుగోళ్లు వెంటనే పూర్తి చేయాలి
- 27న 'రైతు గోస--బీజేపీ భరోసా' బస్సు యాత్ర
- కర్రే సంజీవరెడ్డి



**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 25:**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు పరస్పర విమర్శలతో పక్కదారి పట్టిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించే "రైతు గోస -- బీజేపీ భరోసా" బస్సు యాత్ర పెద్దపల్లి జిల్లాలో కొనసాగనుందని తెలిపారు. కాటారం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో యాత్ర నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన బీజేపీ నాయకులు వడ్లు, మక్కా కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. రైతులకు బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కర్రే సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, తాడులు, హమాలీలు వంటి కనీస సదుపాయాలు కూడా అందుబాటులో లేవని అన్నారు. మిల్లులకు తరలించిన ధాన్యాన్ని నాణ్యత పేరుతో తిరస్కరిస్తున్నారని, దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాలనలో అవినీతి, అక్రమా లు జరిగాయని ఆరోపించిన బీజేపీ నేతలు, ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణరావు హయాంలో కూడా కమిషన్లు, మైనింగ్ మాఫియా, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు పెరిగాయని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు పరస్పరం సవాళ్లు విసురుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య సిండికేట్ రాజకీయాలు నడుస్తున్నాయని, మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నష్టపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అధికా రంలోకి వచ్చిన తర్వాత అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్, జిల్లా కార్యదర్శి శివం గారి సతీష్, పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## భైంసా టౌన్ ఏరియా హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య పరికరాలను వెంటనే అమర్చాలి

### యువ నాయకుడు కంబ్లే సాహెబ్ రావు డిమాండ్

**కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 25**



ముధోల్ నియోజకవర్గం ప్రజలందరికీ నమస్కారం కనిపిస్తుంది మన ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భైంసా ఇక్కడ ఎమర్జెన్సీ కేసు ఒకవేళ వస్తే నిజామాబాదు లేదా హైదరాబాద్ మరియు నిజామాబాదు రెండు గంటల సమయం హైదరాబాద్ 5 గంటల సమయం ఎమర్జెన్సీ కేసు ఒకవేళ ఇక్కడ నుంచి మనం పంపిస్తే దారి ప్రయాణం లోనే ప్రాణాలు పోయే అవకాశాలు ఉన్నాయి. మరియు ఎన్నో సంవత్సరాల నుంచి ఈ హాస్పిటల్ ఇంతే ఉంది. నేను కోరుకునేది ప్రజల తరఫునుండి. ఒక్కటే వెంటిలేటర్ సదుపాయం డయాలసిస్,సిటీ స్కాన్ మరియు,ఎమ్మారై ఇవి కచ్చితంగా హాస్పిటల్ లో అమర్చాలి ఎందుకంటే ప్రజలు హైదరాబాద్ నిజామాబాదు వెళ్లాలంటే చాలా కష్టం ఉంది కావున నాయకులు అధికారులు, దయతలచి వెంటనే ప్రజల ప్రాణాలతో ఆడుకోకుండా మేము నియోజకవర్గంలోనే వైద్యం చేసుకుంటామని మరియు ప్రాణాలను కాపాడుకుంటం కావున ఈ పరికరాలను భైంసా హాస్పిటల్ లో అమర్చాలి అని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంబ్లే సాహెబ్ రావు పాల్గొన్నారు.



## అక్రిడేషన్ కమిటీ సభ్యులకు అక్రిడేషన్ కార్డులు అందించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 25**

మంచిర్యాల జిల్లా తేది: 25-05-2026 న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేయడమైనది.



## కమిషనర్‌ను తొలగించి కార్మికులకు న్యాయం చేయాలి

- మల్లమ్మ మృతికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- మెరుపు సమ్మెతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

**గోదావరిఖని, మే 25,( ప్రజా తీర్పు):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీను విధుల నుంచి తొలగించి, వడదెబ్బతో మృతి చెందిన పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికురాలు గాజనవేణ మల్లమ్మ కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం 4 గంటల నుంచి 9.30 గంటల వరకు కార్మికులు విధులను బహిష్కరించి మెరుపు సమ్మె నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు వేల్పుల కుమారస్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, ఎం.ఏ. గౌస్, సమ్మెకు మద్దతు తెలిపిన మార్కాపురి సూర్య మాట్లాడుతూ ఈ నెల 21న విధులు నిర్వహిస్తున్న సమయంలో వడదెబ్బకు గురై గాజనవేణ మల్లమ్మ మృతి చెందిందని తెలిపారు. ఈ ఘటనకు కమిషనర్ అరుణశ్రీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కమిషనర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కార్మికులను కట్టుబానిసల్లా చూస్తూ అధిక పనిభారం మోపుతున్నారని, మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 11 గంటలకే కార్మికులను ఇండ్లకు పంపాల్సి ఉండగా సమయపాలన లేకుండా పనులు చేయిస్తున్నారని విమర్శించారు. ఇటీవల ముగ్గురు కార్మికులు ఎండదెబ్బతో ఆసుపత్రిపాలయ్యారని, మరో ముగ్గురు కార్మికులు మృతి చెందారని పేర్కొన్నారు. ఇప్పుడు మల్లమ్మ మృతి కార్మికుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. మంచినీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించకుండా పని ఒత్తిడి పెంచుతున్నారని ఆరోపించారు. నిర్దేశించిన పనులు పూర్తి చేయకపోతే మాస్టర్ వేయమని, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. చీపుర్లు, చెప్పులు, మాస్కులు, సబ్బులు, కొబ్బరి నూనె, తట్టలు, పారలు, బ్లౌజులు వంటి కనీస అవసరమైన వస్తువులు కూడా ఇవ్వకుండా పనులు చేయిస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు కమిషనర్‌కు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని ఆరోపించారు. మల్లమ్మ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుని, రూ.20 లక్షల నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ వచ్చి సాయంత్రం 4 గంటలకు చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. రామాచారి, కిషన్ నాయక్, గుంజ రమణ, రామలక్ష్మి, రేణికుంట్ల సారయ్య, పాముకుంట్ల సునీత తదితరులతో పాటు సుమారు 400 మంది కార్మికులు పాల్గొన్నారు.

# కష్టపడే కాంగ్రెస్ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి శంకర్

**ఖానాపూర్,మే 25 (ప్రజా తీర్పు ప్రతినిధి):**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు,నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం బాదనకుర్తి గ్రామంలో బూత్ స్థాయి కమిటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగిలి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంలో బూత్ కమిటీల పాత్ర కీలకమన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లోని ప్రజా సమస్యలను గుర్తించి పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. యువత పార్టీ అభివృద్ధికి చురుకుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం,సర్పంచుల మండల ఫోరమ్ అధ్యక్షులు రాజేందర్ నాయక్,తర్లపాడు సర్పంచ్ పోలంపల్లి సచిన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య,బాదన కుర్తి మాజీ ఎంపిటిసి గుడాల రాజన్న, పిఎసిఎస్ డైరెక్టర్ గాజుల గంగన్న, తర్లపాడు ఉప సర్పంచ్ నరసయ్య,బాలసంకుల రాజేందర్,బాదన కుర్తి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాగర్,ఆత్మ కమిటీ డైరెక్టర్ బొడ్డు నరసయ్య,సీనియర్ నాయకులు మాసుల లక్ష్మీరాజం,మాజీ ఉపసర్పంచ్ బీమ్ రాజ్, యూత్ అధ్యక్షులు హరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు
- అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 25 :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే అర్జీలను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి సుగుణ తనకు అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై పౌరసరఫరాల శాఖ అధికారులకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. గోదావరిఖనికి చెందిన సువర్ణ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ద్వారా పేషంట్ కేర్ విభాగంలో పనిచేసే అవకాశం కల్పించినప్పటికీ 15 రోజులకే తొలగించారని, తిరిగి ఉద్యోగంలో చేర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనిపై గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన మాచర్ల సుగుణ తన భర్త మరణించారని, వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు రాస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 25**

నారాయణ్ రావు పటేల్ మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వర్యులు,వివిధ గ్రామాలకు చెందిన 21మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ 6 లక్షల రూపాయల లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే,ముధోల్ మండల అధ్యక్షులు గంగారెడ్డి,కుబీర్ మండల అధ్యక్షులు బషీర్ గారు బంక బాబు,తనూర్ మండల అధ్యక్షులు పుండ్లిక్, లోకేశ్వరం మండల అధ్యక్షులు,సుదర్శన్ రెడ్డి నాయకులు,కార్యక్తలు, చెక్కులు తీసుకున్న లబ్ధిదారులకు వారికి వచ్చినటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామచంద్రాపూర్లో ఉపాధి హామీ కార్డులపై విచారణ

**కోహెడ, మే 25 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం రాశీచంద్రాపూర్ గ్రామంలో ఉపాధిహామీ కార్డుల విషయంలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ నిమిత్తం జిల్లా అధికారులు మంగళవారం ఉదయం గ్రామానికి వస్తున్నట్టు వార్డు సభ్యులు కక్కర్ల దామోదర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ కార్డులు ఉండి చనిపోయినట్లు నమోదు అయినా వాళ్ళు, సమస్యలు ఉన్నవాళ్లు, జాబ్ కార్డులు ఉండి ఉపాధి పనికి అనుమతి లభించని వారు మంగళవారం ఉదయం 10:00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయానికి రావాలని దామోదర్ విజ్ఞప్తి చేశారు. మీతో పాటు జాబ్ కార్డు, ఆధార్ కార్డు, లింక్ మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తేవాలని కోరారు. ఉపాధి జాబ్ కార్డులు ప్రతి ఒక్కరికి ఉండాలని, భవిష్యత్ లో ప్రతి పనికి ఈ జాబ్ కార్డులు అవసరశీగా మారనున్నట్టు తెలిపారు. కావున గ్రామస్తులందరూ విచారణకు హాజరై తమ సమస్యలు విన్నవించి ప్రతి ఒక్కరూ జాబ్ కార్డు కలిగి ఉండే విధంగా చూడాలని దామోదర్ గౌడ్, విజ్ఞప్తి చేశారు.

## రాజ్యాధికార బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 25**



నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో చలో నిర్మల్ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు, ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ జిల్లా కన్వీనర్పుశెట్టి మాట్లాడుతూ, ఎస్సీ ,ఎస్టీ బీసీ, సామాజిక కులాలకు జనాభా తమాషా ప్రకారం జట్ట సభలలో మనమెంత మందిమో మనకంత వాట కోసం జరిగే, ఈ సామాజిక న్యాయ పోరాటం లో భాగంగా నిర్మల్ జిల్లాలోని బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ,ఎస్టీ, బీసీ, కులాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ ఆత్మ గౌరవాన్ని చాటాలని, ఎస్సీ ,ఎస్టీ, బీసీ, జాక్ నిర్మల్ జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు, సుంకేట పోశెట్టి అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని పత్రికా ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ సమావేశంపై కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆగ్రహం

**ఖానాపూర్,మే 25 (ప్రజా తీర్పు ప్రతినిధి):**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అవగాహన రాహిత్యంగా వ్యవహరిస్తూ ఎజెండా అంశాలు లేకుండానే సాధారణ సమావేశం నిర్వహించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ లేకుండా సమావేశం నిర్వహిస్తే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ప్రశ్నించారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మానుకుని మున్సిపల్ అభివృద్ధికి అందరి సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరిస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 11 వార్డ్ కౌన్సిలర్,డిసిసి ఉపాధ్యక్షుడు రాజుర సత్యం,కౌన్సిలర్లు నిమ్మల రమేష్, గొర్రె తిరుమల గంగాధర్, సాజిదా బేగం జమాల్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.



## వివో సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

- మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 25**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎలుకతుర్తి రవితో కలిసి ఐకెపి మహిళా వి ఒ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి ప్రతిపాదన మేరకు పెగడపల్లి మండలంలో 23 గ్రామాలకు గాను 33 వివో సంఘ భవనాలు నిర్మాణం చేయడానికి మంజూరు ఇచ్చారని అందులో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారికంగా ఆన్లైన్ ద్వారా ఒకవైపు సంఘాలను ప్రారంభిస్తూ అన్ని మండల కేంద్రాల్లో వివిధ గ్రామాలకు మంజూరు ఇచ్చిన గ్రామాల్లో వివో సంఘ భవనాలకు భూమి పూజ చేయాలని ఆదేశాల మేరకు శంకుస్థాపన చేయడం జరిగిందని వివరించారు దాదాపు మనం పెగడపల్లి మండలంలో మూడు కోట్ల 30 లక్షల రూపాయల విలువగల సంఘ భవనాలు నిర్మాణం కోసం ఈ రోజు వివిధ గ్రామాలలో సర్పంచులు స్థానిక మహిళ వివో అధ్యక్షులు మరియు సీసీలు ఏపిఎం గారి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెట్ల కిషన్ వివో సంఘం అధ్యక్షురాలు రాణి మహిళా సంఘాల ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శి శంకర్ సి ఏ దేవారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి రాజు నాయకులు పాపిరెడ్డి కోల రాజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గుగులోతు శ్రీకాంత్ నాయక్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 25**

భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గుగులోతు శ్రీకాంత్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. ఈసందర్భంగా శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తిరిగి రెండోసారి బాధ్యతలు అప్పగించడానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎస్టి మోర్చా బలోపేతానికి , బిజెపి విధానాలను ,కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పథకాలను గిరిజన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడానికి డానికి శాయ శక్తుల కృషి చేస్తానని శ్రీకాంత్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.



## మహిళా వారోత్సవాల్లో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షుడు రాజుర సత్యం

**ఖానాపూర్,మే 25 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మహిళా వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు,ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజుర సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రతిరోజూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గొర్రె గంగాధర్,కాంగ్రెస్ నాయకులు ఎంసీ గంగాధర్,క్రాంతి, అంగన్‌వాడీ టీచర్ విజయ,ఆసుపత్రి సిబ్బంది,కాలనీ మహిళలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించని ప్రజావాణి ఎందుకు?

**హుస్నాబాద్, మే 25 ప్రజా తీర్పు**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్, హుస్నాబాద్ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి విమర్శించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నప్పటికీ ప్రజలు అందజేస్తున్న ఫిర్యాదులకు సరైన పరిష్కారం లభించడం లేదన్నారు. డివిజన్ పరిధిలోని గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం హుస్నాబాద్‌కు వస్తున్నా, సంవత్సరాలు గడిచినా సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ అధికారులకు జవాబుదారీతనం ఉండాలని సూచించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. ప్రజలు అందజేసిన వినతిపత్రాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే ప్రజావాణి వ్యవస్థను పునర్విమర్శించాలని ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల నిందితుల అరెస్టు

- 30 కేజీల పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు
- నలుగురు కొనుగోలుదారులు, పరారీలో సూత్రధారి
- నిందితుల వివరాలను వెల్లడించిన ఎసిపి కిరణ్ కుమార్

**(వి.వెంకటేష్,ప్రజా తీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మే 25**



రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా ఐపీఎస్, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రోజున నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం రోజున తాండూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు రెచిని గ్రామ శివారులో ఉన్న బ్రిడ్జి వద్ద బైక్ మీద రోళ్ళపాడు నుండి రెచిని కి నకిలీ పత్తి విత్తనాలను తెచ్చి కొనుగోలుదారులకు ఇస్తున్నారు అన్న సమాచారం రావడంతో తాండూర్ ఎస్సై ఖ. ప్రసాద్ మరియు కొండలే సుష్మ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ తాండూర్ తన సిబ్బందితో కలిసి వెళ్లి రెచిని శివారులో తనిఖీ చేయగా బైక్ మీద సంచిలో తెస్తున్న నకిలీ పత్తి విత్తనాలు గుర్తించారు. దాదాపు 30 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని రోళ్ళపాడు మరియు రెచిని గ్రామాలకు చెందిన 1)గోగర్ల మల్లేష్ తండ్రి ఎల్లయ్య ,39 సం లు ,కులం : నాజ మాదిగ , వృత్తి : వ్యవసాయం , నివాసం : ఇ.చీశీ 1-39, రోళ్ళపాడు ,తక్కలపల్లి గ్రామం ,రెబ్బెన మండలం, 2) ముక్క శ్రీకాంత్ తండ్రి రాజేశం, 26 సం లు ,కులం : మున్నూరు కాపు, వృత్తి : ట్రాక్టర్ డ్రైవరు, నివాసం : ఇ. చీశీ 6-37, రెచిని గ్రామమ, తాండూర్ మండలం, 3) గాండ్ల మహేష్ తండ్రి సత్తయ్య,34 సం లు ,కులం ఉప్పర, వృత్తి : డ్రైవరు, నివాసం : ఇ. చీశీ 5-92, కూర్మ వాడ,రెచిని గ్రామం ,తాండూర్ మండలం , 4) పిడుగు లక్ష్మణ్ తండ్రి భీమయ్య,28 సం లు ,కులం : ముదిరాజ్, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ. చీశీ 6-52/1,గ్గా హై స్కూల్ రోడ్డు ,రెచిని గ్రామం ,తాండూర్ మండలం . వీటిని చీరాలకు చెందిన తిరుమలశెట్టి రామకృష్ణ, తండ్రి సుబ్బారావ్,52 సం లు , కులం : కాపు ,వృత్తి : వ్యాపారం, నివాసం : ప్రకాశం జిల్లా ,ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన అతను అతని పొలాలు ను కౌలు చేసే మల్లేశ్ ద్వారా మోటార్ సైకిల్ మీద తీసుకొని వచి రెచిని గ్రామస్థులు కు ఇస్తుండగా పట్టుకున్న ట్లు ఎసిపి వెల్లడించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని అదే విధంగా ఈ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని అదేవిధంగా లైసెన్సు అనుమతి పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదు ను తప్పకుండా తీసుకోవాలని అన్నారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి ఈ నకిలీ విత్తనాల బారి నుండి మోసపోకుండా ఉండాలని మా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలను కూడా పెట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగానే అమ్ముతున్నట్లుగాని సమాచారం తెలిస్తే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య, కొండలే సుష్మ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్,ఎస్సై ప్రసాద్,తో పాటు సిబ్బంది ఉన్నారు.



## మంథని వాసి భాగస్వామ్యంతో తెలంగాణ టీ20లో వరంగల్ జట్టు

**మంథని, మే-25(ప్రజాతీర్పు)**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ తరహాలో తెలంగాణ క్రికెటర్లను ప్రోత్సహించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సిఏ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ టీ20 లీగ్ టీజీ20 లో మంథనికి చెందిన ముస్కుల శ్రవణ్ రెడ్డి భాగస్వామ్యం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలోని వివిధ జిల్లాల ప్రతిభావంతులైన క్రికెటర్లకు వేదిక కల్పించాలనే ఉద్దేశంతో హెచ్‌సిఏ ఫ్రాంచైజీల కోసం బిడ్లను ఆహ్వానించగా, తొలి విడతలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొననున్నాయి. ఈ క్రమంలో వరంగల్ జిల్లా జట్టు యాజమాన్య హక్కులను బైన్ గ్లోబల్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపాయలు 6.55 కోట్లకు దక్కించుకుంది. ఈ సంస్థకు జూపల్లి వరుణ్, ముస్కుల శ్రవణ్ రెడ్డి లేవోనోర్ గ్రూప్ ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. వరంగల్ జట్టుకు హెచ్‌సిఏ నారింజ రంగు జెర్సీని కేటాయించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రతిభావంతులైన క్రికెటర్ల ఎంపిక కోసం త్వరలోనే ప్రక్రియ ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టీజీ20లో రాణించే క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన ముస్కుల శ్రవణ్ రెడ్డి స్థిరాస్తి వ్యాపార రంగంలో స్థిరపడి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. క్రికెట్ అభివృద్ధి, యువ క్రీడాకారుల ప్రోత్సాహం లక్ష్యంగా టీజీ20 తొలి ఎడిషన్‌లో జట్టు భాగస్వామిగా అడుగుపెట్టారు. మేధావులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలకు నిలయంగా పేరొందిన మంథని ప్రాంతానికి చెందిన వ్యక్తులు పలు రంగాల్లో రాణిస్తున్నప్పటికి, రాష్ట్ర స్థాయి క్రికెట్ లీగ్‌లో జట్టు యాజమాన్య హక్కులను సాధించిన వారిలో ముస్కుల శ్రవణ్ రెడ్డి ఒకరిగా నిలవడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. తెలంగాణ క్రికెట్ అభివృద్ధికి తోడ్పడే ఈ లీగ్ ద్వారా యువ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభించనుండగా, మంథని ప్రాంతానికి చెందిన వ్యక్తి జట్టు యాజమాన్యంలో భాగస్వామ్యం కావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



## జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిరిసిల్ల రూరల్ సి ఐ నాగేశ్వర్ రావు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) మే 25**

కందికట్కూర్ గ్రామం లోని రేణుక ఎల్లమ్మ మహా జాతర ఈ నెల 27, 28 తేదీలలో ఉండగా సోమవారం నాడు సిరిసిల్ల రూరల్ సి ఐ నాగేశ్వర్ రావు స్థానిక ఎస్ ఐ అశోక్ తో కలిసి అమ్మవారిని దర్శించుకుని అనంతరం మాట్లాడుతూ జాతరలో బండ్లు తిరిగే సందర్భంలో డ్రైవర్లు మద్యం సేవించి ట్రాక్టర్లు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు భక్తులందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినచో వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ అశోక్ టెంపుల్ లక్ష్మారెడ్డి కంది బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులో భాగంగా ఈరోజు కొత్త కుంట నుండి పంగిడి చెరువు వరకు ఫీడర్ ఛానల్ పనులు ప్రారంభించిన సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) మే 25**




పెద్ద లింగాపూర్ గ్రామంలో ని కొత్త కుంట నుండి పంగిడి చెరువు వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల వరకు పీడర్ ఛానల్ పూడికతీత పనులను సర్పంచ్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలువల పూడిక తీయడం వల్ల వేసవిలోని చెరువులోకి మీరు సులభంగా చేరుతుందని ఇట్టి కాలువలను రైతులు ధ్వంసం చేయకుండా కాపాడు కోవాలి గత కొంతకాలంగా రంగనాయక సాగర్ నుండి వచ్చే నీరు ఈ కాలువల ద్వారానే వస్తుంది కాబట్టి ఈ ప్రాంతాల్లో కాలువకు అడ్డుగా గోడ కట్టవలసి ఉందని దానికి సంబంధించిన నిధులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు అలాగే ఎండ తీవ్రంగా ఉన్నందున కూలీలు ఉదయం 5:30 నుండి పని మొదలు పెడితే 10 గంటల లోపు తిరిగి ఇంటికి వెళ్ళవచ్చు అన్నారు కాబట్టి ఎండ దెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌పై అసంతృప్తి

- "రూ.1000 పెన్షన్‌తో జీవనం ఎలా?"
- కనీస పెన్షన్‌ను రూ.10 వేలకు పెంచాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి

**(దుర్గం నగేష్ ప్రజాతీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్,, మే 25 :**




దేశ పారిశ్రామికాభివృద్ధికి వెన్నెముకగా నిలిచిన సింగరేణి కార్మికుల పట్ల ప్రభుత్వాల వైఖరిపై రిటైర్డ్ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. దశాబ్దాల పాటు భూగర్భ గనుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన కార్మికులకు పదవీ విరమణ అనంతరం నెలకు కేవలం రూ.1000 పెన్షన్ మాత్రమే అందించడం అన్యాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బొగ్గు ఉత్పత్తి ద్వారా దేశానికి విద్యుత్ శక్తి అందించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నారని కార్మిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గనుల్లో పనిచేసే సమయంలో ఆరోగ్య సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులు, ప్రమాదాలు ఎదుర్కొన్న కార్మికులకు వృద్ధాప్యంలో కనీస భద్రత కూడా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

### పెరుగుతున్న ధరలతో ఇబ్బందులు

ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల ధరలు, వైద్య ఖర్చులు, మందుల వ్యయం భారీగా పెరిగిపోయిన నేపథ్యంలో రూ.1000 పెన్షన్‌తో కుటుంబ పోషణ అసాధ్యమని రిటైర్డ్ కార్మికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో వైద్య సేవల కోసం అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోందని, పెన్షన్ మొత్తం రోజువారీ అవసరాలకు కూడా సరిపోవడం లేదని అంటున్నారు.

### ఇతర సంక్షేమ పథకాలతో పోలిక

రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలకు ఆసరా పెన్షన్లు, వికలాంగులకు ప్రత్యేక భృతులు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుండగా.. దేశ ఆర్థికాభివృద్ధికి తమ జీవితాన్ని అంకితం చేసిన సింగరేణి రిటైర్డ్ కార్మికులకు మాత్రం కనీస స్థాయి పెన్షన్ కూడా అందకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### కనీస పెన్షన్ పెంపుపై డిమాండ్

రిటైర్డ్ సింగరేణి కార్మికులకు కనీసం రూ.10 వేల పెన్షన్ అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడిపే అవకాశం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంటున్నారు.

### కార్మిక సంఘాలు ఉద్యమానికి సిద్ధం?.

పెన్షన్ పెంపు అంశంపై త్వరలో కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు సమావేశాలు నిర్వహించి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని భావిస్తున్నట్లు సమాచారం. సింగరేణి కార్మికుల సమస్యలు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కావని, శ్రమజీవుల గౌరవానికి సంబంధించిన అంశమని కార్మిక నాయకులు అభిప్రాయపడుతున్నారు.

### ప్రభుత్వ స్పందనపై ఆసక్తి

రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుపై ఇప్పటికే పలు వేదికల్లో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది. సింగరేణి కార్మికుల సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలనే డిమాండ్ రోజు రోజుకు బలపడుతోంది.

# ఎండాకాలం.. జీవాలు పైలం

- అధిక ఉష్ణోగ్రతలతో పశువులకు ప్రమాదం
- వడదెబ్బ కొట్టే అవకాశం.. జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పశువైద్యులు

**(జక్కుల రాంబాబు, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం రూరల్) మే 25**

ఎండలు మండుతున్నాయి. ఉదయం ఎనిమిది కాకముందే భానుడు భగ్గుమంటున్నాడు. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో అధిక ఉష్ణోగ్రతలతో మూగ జీవాలకు వడదెబ్బ కొట్టే ప్రమాదముందని, తగిన జాగ్రత్తలు తీసుకొని సంరక్షించుకోవాలని పశు వైద్యాధికారులు సూచిస్తున్నారు. ఎండాకాలంలో జీవాల్లో వచ్చే సమస్యలు, వాటి నివారణ చర్యలు, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అశ్వారావుపేట పశు వైద్యాధికారి డాక్టర్ మెల్ల స్వప్న వివరించారు.

### వడదెబ్బను ఇలా గుర్తించాలి

వేసవిలో మనుషులే కాదు.. పశువులు కూడా వడదెబ్బకు గురవుతుంటాయి. అధిక ఉష్ణోగ్రత, గాలి ప్రసరణ సరిగా లేకపోవడం, షెడ్లలో అధిక సంఖ్యలో కిక్కిరిసి ఉండడం, నీళ్లు అందుబాటులో లేకపోవడం వల్ల పశువులు, గొర్రెలు, మేకలు వడదెబ్బకు గురవుతాయి. వడదెబ్బకు గురైన పశువులు క్రమంగా నీరసించి బలహీనంగా మారుతాయి. శరీర ఉష్ణోగ్రత 100 డిగ్రీల కంటే ఎక్కువ ఉంటుంది. చర్మం పొడిబారుతుంది. పశువులు సరిగా నడవలేక తూలుతూ ఉంటాయి. ఎప్పుడూ పడుకోవడానికి ప్రయత్నిస్తాయి. జీవక్రియ తగ్గిపోయి ఆకలి మందగిస్తుంది. దాంతో ఆహారం తక్కువగా తీసుకుంటాయి. ఫలితంగా పాల దిగుబడి తగ్గుతుంది. పశువులు ఎదకు రాకపోగా చూడి కట్టె అవకాశాలు కూడా తక్కువే. రోగ నిరోధకశక్తి తగ్గడం వల్ల ఇతర వ్యాధులు, పరాన్న జీవులు ఆశించే అవకాశం ఉంటుంది. కొన్ని సమయాల్లో దాహంతో ఉన్న పశువులు మురికి గుంతల్లోని



నీటిని తాగడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తాయి. చూడి పశువుల్లో గర్భస్రావాలు సంభవిస్తాయి. రొప్పుతూ శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి అపస్మారక స్థితికి వెళ్లి మృతి చెందే అవకాశముంది.

### జీవాల ఆరోగ్య పరిరక్షణ

జీవాలను వేసవిలో ఉదయం 6నుంచి 10గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7గంటల వరకు మేతకు తీసుకెళ్లాలి. ఒకవేళ ఎండ ఎక్కువగా ఉంటే చెట్టు నీడలో నిలబడేలా చూడాలి. షెడ్లకు ఇరువైపులా గోడలు పూర్తిగా కట్టకూడదు. వీలైతే షెడ్లలో షవర్స్, స్ప్రింక్లర్లను అమర్చాలి. నీటి తుంపర్లు జీవాల మీద పడేలా చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా నల్లటి జీవాలకు (గేదె, నల్ల గొర్రె, నల్ల మేక) ఇబ్బందులెక్కువ. నల్లటి శరీరం కలిగిన జీవాలు ఉష్ణోగ్రతను శోషణం చేసుకునే వీలుంటుంది. వేసవి తాపానికి గురైన పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. దీనివల్ల ఇతర వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంటుంది. వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించని పశువులు, గొర్రెలు, మేకల్లో గాలికుంటు, గొంతు వాపు, జబ్బ వాపు వంటి వ్యాధులు సోకుతాయి. పశువులు మురుగు నీరు తాగడం వల్ల పారుడు, జీర్ణకోశ రోగం వచ్చే అవకాశం ఉంది. కావున మంచి చల్లని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. అంతర పరాన్న జీవుల నిర్మూలనకు నట్టల నివారణ మందులను క్రమం తప్పకుండా తాగించాలి.

### పచ్చిగడ్డిని ఇవ్వాలి

వేసవిలో పశువులను ఉదయం, సాయంత్రం వేళల్లో మేతకు తీసుకెళ్లాలి. సాధ్యమైనంత వరకు ఎక్కువ నీళ్లు తాగేలా చూడాలి. వేసవి తాపంతో పశువుల్లో జీర్ణక్రియ మందగిస్తుంది. అందువల్ల సులువుగా జీర్ణించుకునే పిండి పదార్థాలైన గంజి, జావ వంటివి అందించాలి. ఎక్కువ శాతం పచ్చిగడ్డి ఇవ్వాలి. మాగుడు గడ్డి ఉంటే సమృద్ధిగా అందించవచ్చు. పచ్చిగడ్డిని ఉదయం, ఎండు గడ్డిని రాత్రి సమయాల్లో కత్తిరించి ఇవ్వాలి. అధిక పాలను ఇచ్చే పశువులకు దాణాలో నీటిని కలిపి ఇవ్వాలి. మినరల్ మిక్చర్, ఉప్పు కలిపిన ద్రావణం ఇవ్వడం మరీ మంచిది.

### తీసుకోవాల్సిన చర్యలు

వడదెబ్బకు గురైన పశువులను వెంటనే నీడ ప్రదేశానికి తీసుకెళ్లాలి. చల్లని నీటితో పశువు ముఖాన్ని కడగాలి. ఐస్‌ను వస్త్రంలో చుట్టి పశువు నుదుటిపై ఉంచాలి. పశు వైద్యుడిని సంప్రదించి స్లైన్ ఎక్కించాలి. పశువు కోలుకునే వరకు చాప్ కట్టర్‌తో కట్ చేసిన పచ్చిగడ్డిని మాత్రమే అందించాలి. మినరల్ మిక్చర్, ఉప్పు కలిపిన ద్రావణాన్ని ఇవ్వాలి. ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే మేత కోసం బయటకు తీసుకెళ్లాలి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయాల్లో నీడ ప్రదేశాలకు తరలించడం ఉత్తమం.

### పశువులకు వెంటనే చికిత్స చేయించాలి

వడదెబ్బకు గురైన పశువులను వెంటనే చల్లని గాలి వచ్చే ప్రదేశంలోకి తీసుకెళ్లాలి. శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి పలుమార్లు నీటితో కడగాలి. తల నుదుటి మీద మంచు ముక్కలు ఉంచడం, చల్లని గోనె సంచిని కప్పడం వంటివి చేయాలి. పశు వైద్యుడి పర్యవేక్షణలో గ్లూకోజ్ స్లైన్, సోడియం క్లోరైడ్ అందించాలి. శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి అవసరమైన చికిత్స చేయించాలి.

**– మెల్ల స్వప్న పశువైద్యాధికారి, అశ్వారావుపేట**



# నష్టపోయిన గీతకార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్

**జమ్మికుంట మే 25 ప్రజాతీర్పు**

హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలం మడిపల్లి తనుగుల వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈత వనాలు దగ్ధం కాగా ఈ మేరకు సోమవారం తనుగుల మడిపల్లి లో ఘటనా స్థలాన్ని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈతవనాలు దగ్ధం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు నిత్యం కల్లు గీస్తూ జీవనోపాధి పొందుతున్న ఎంతోమంది గీత కార్మికులు ఈ ప్రమాదం వల్ల ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గీత కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు త్వరలోనే సంబంధిత ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం అందజేయనున్నట్లు రంజిత్ కుమార్ గౌడ్ తెలిపారు.

# రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

**జమ్మికుంట మే 25 ప్రజాతీర్పు**



ఇల్లంతకుంట మండల పరిధిలోని రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను అవసరం ఉన్నటువంటి రైతులు కొనుగోలు చేయాలని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానశ్ చైర్మన్ ఇంగిలే రామారావు రైతులను కోరారు. జీలుగ బస్తా మొత్తం ధర 4905 రూపాయలు 50% సబ్సిడీ పోను 2452.50 రూపాయలు. వరిపొలం నాటు వేసే ముందు జీలుగు విత్తనాలను చల్లుకొని అవి పెరిగిన తర్వాత దున్ని నాటు వేసినట్లయితే వరి అధిగ దిగుబడిని పొందవచ్చునని అన్నారు.జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ తీసుకొని ఇల్లంతకుంట లోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ లక్ష్మన్నపల్లి 200 బ్యాగులు, రాచపల్లి 200 బ్యాగులు, మల్యాల133 బ్యాగులు సిరిసేడు 200 బ్యాగులు దాదాపు మొత్తం 930 బస్తాలు ఈ పై గ్రామాలలో జీలుగు బత్తాలు అందుబాటులో ఉన్నవి. 50% సబ్సిడీతో ఒక బస్తా 30 కిలోల బ్యాగు 2452 రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగింది. ఒక బస్తా దాదాపు రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. జీలగ విత్తనాలను చల్లడం ద్వారా పచ్చిరొట్ట ఎరువు లాగా పని చేస్తుందని అలాగే పంట దిగుబడి ఎక్కువ వస్తుందని అన్నారు. జీలుగు విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారు అన్నారు. రైతులకు ఎలాంటి అవసరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ ఏఓ, ఏఈఓ ని సంప్రదించాలన్నారు.

# ధరల నియంత్రణలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విఫలం

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టే బోయిన శ్రీనివాస్**

**(పగడాల.రామారావు ప్రజా తీర్పు గార్ల.మండల ప్రతినిధి) మే 25**



గార్ల : కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేపదే ప్రజలపై భారాలు మోపుతున్నదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టే బోయిన శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గడిచిన 12 రోజుల వ్యవధిలో 8 రూపాయల వరకు పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచిందని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున భారాలు మోపిన ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమేనని తెలిపారు. ధరల నియంత్రణలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని పేర్కొన్నారు. పదే పదే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి కార్పొరేట్ లకు మోడీ అండగా నిలుస్తున్నారని తెలిపారు.పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే కేవలం వాహనాలు నడిపేవారే నష్టపోరని,అది ప్రజల దైనందిన బడ్జెట్‌ను నేరుగా దెబ్బ తీస్తుందని తెలిపారు. లారీలు, రవాణా వాహనాల ఖర్చులు పెరుగుతాయని, దీనివల్ల కూరగాయలు, పాలు, పప్పులు, మందులు వంటి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆటోమేటిక్‌గా పెరిగిపోతాయని తెలిపారు. అలాగే వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడుతుందని, మన దేశంలో వ్యవసాయం చాలా వరకు డీజిల్ ఇంజన్లు, ట్రాక్టర్లపై ఆధారపడి ఉందని,డీజిల్ ధరలు పెరిగితే రైతులకు పెట్టుబడి ఖర్చు భారీగా పెరుగుతుందని,ఇది దేశ ఆహార భద్రతకే ప్రమాదకరంగా మారుతుందని పేర్కొన్నారు.ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని చెబుతూనే ప్రజలపై పెనుభారాలు మోపు చున్నారని, భారాలు బిజెపి ప్రభుత్వాన్ని, ఆ పార్టీ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.

# రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

**బీర్పూర్, మే 25 (ప్రజా తీర్పు)**

బీర్పూర్ మండల పరిధిలోని రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు సొసైటి బీర్పూర్, కొల్వాయి, ఆగ్రోస్ తుంగూరు, బీర్పూర్ లలో అందుబాటులో ఉన్నాయనీ తెలుపుతున్నాము. కావున అవసరం ఉన్నటువంటి రైతులు తీసుకోవాలని , ఒక బస్తా 2 నర ఎకరాలకు సరిపోతుందని మండల వ్యవసాయ అధికారి నీల తిరుపతి తెలుపడం జరిగింది. జీలుగ బస్తా అసలు ధర రూ.4905/- రూపాయలు ఉండగా ప్రభుత్వం 50 % సబ్సిడీ పోను రైతు ధర రూ. 2452.50/- మాత్రమే ర చెల్లించవలసి ఉంటుంది. వరిపొలలలో జీలుగు విత్తనాలను చల్లుకొని 45 రోజుల లో అవి పూత దశలో దున్ని నాటు వేసినట్లయితే వరి అధిగ దిగుబడిని పొందవచ్చునని రైతులకు తెలుపడం జరిగింది. జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తీసుకొని బీర్పూర్ లోని ప్రాథమిక సహకార సంఘం (ప్యాస్ )366 బ్యాగులు, కొల్వాయి, ప్రాథమిక సహకార సంఘం( ప్యాస్) 467 బ్యాగులు, ఆగ్రోస్ రైతు సేవకేంద్రం తుంగూర్, 416 బ్యాగులు ఆగ్రోస్ రైతు సేవకేంద్రం, బీర్పూర్ 417 బ్యాగులు మొత్తం 1666 బస్తాలు ఈ పై గ్రామాలలో అందుబాటులో ఉన్నవి. బస్తా సైజ్ 30 కిలోలు.జీలగ విత్తనాలను చల్లడం ద్వారా పంట దిగుబడి ఎక్కువ వస్తుందని, ఒక బస్తా యూరియా ను తగ్గించాలని అన్నారు. జీలుగు విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారు అన్నారు. రైతులకు ఎలాంటి అవసరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ ఏఓ, ఏఈఓ రిని సంప్రదించాలనీ తెలుపడం జరిగింది.

# పటాన్‌చెరు నియోజకవర్గంలో అమృతవనం, హరిత ద్వారం ఫారెస్ట్ పార్కులను ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ

**పటాన్ చేరు, మే 25 (ప్రజాతీర్పు )**





పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన "అమృతవనం ఎకో ఫారెస్ట్ పార్క్" మరియు మంబాపూర్ గ్రామంలోని "హరిత ద్వారం ఫారెస్ట్ పార్క్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ ముఖ్య అతిథిగా హాజరై పార్కులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రివర్యులతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు గడ్డి గారి విఠల్ రెడ్డి

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 25**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని దొడర్నా తండా గ్రామానికి చెందిన సంతోష్ అనే లబ్ధిదారునికి సుమారు 21 వేయిల 500 రూపాయిలు మరియు కుంటాల మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన ముస్కు భోజన్న,15 వేయిల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.చెక్కులు మంజూరు చేసి ఇచ్చినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయులు జూపల్లి కృష్ణారావుకి,ముధోల్ మాజీ శాసనసభ్యులు గడ్డి గారి విఠల్ రెడ్డి,భాదిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ సంజయ్,మాజీ సర్పంచ్ రమణాగౌడ్, దొడర్నా సర్పంచ్ మరియు నాయకులు వెంకటేష్, దేవిధస్,రాజేందర్ మరియు తదితరులు ఉన్నారు.



# గార్ల పెద్ద చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి వినతిపత్రం అందజేత.
- స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్.

**(పగడాల రామారావు తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 25**

గార్ల. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి సోమవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య , గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ హైదరాబాద్ లోని సచివాలయంలో కలిసి గార్ల పెద్ద చెరువు కు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు చెయడం ద్వారా మండలం పరిధిలోని పలు చెరువులు, కుంటలకు సాగు నీరు అందుతుంది. దీంతో ఈ చెరువు,కుంటల కింద ఉన్న 5000 ఎకరాల పుష్కలంగా సాగు నీరు అందుతుంది. రెండో పంట పండించుకునే వీలు కలుగుతుంది. ఎమ్మెల్యే కనకయ్య గారు చేసిన వినతి తో స్పందించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 25.**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.



# గంజాయి పట్టివేత...నిందితుల రిమాండ్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 25.**

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చల్గల్ గ్రామంలో అక్రమంగా రవాణా అవుతున్న 1675 గ్రాముల (సుమారు 1.6 కిలోల) గంజాయిని జగిత్యాల రూరల్ మరియు సి సి ఎస్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. :ఈ వ్యవహారంలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు...జగిత్యాల డి ఎస్ పి పురుషోత్తం రెడ్డి సమక్షంలో విలేకరుల సమావేశం...

# వడదెబ్బ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి మేయర్ మహంకాళి స్వామి సూచనలు

**గోదావరిఖని ,మే 25, (ప్రజా తీర్పు):**



వడదెబ్బ బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని రామగుండం మేయర్ మహంకాళి స్వామి సూచించారు. ఎండల తీవ్రత పెరిగి ప్రజలు వడదెబ్బ బారిన పడుతున్న నేపథ్యంలో సోమవారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడిన మేయర్ అనంతరం వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో వైద్యులు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని, విభాగాధిపతులు విధుల్లో కనిపించడం లేదని రోగులు ఫిర్యాదు చేశారు. అలాగే నీటిని శుద్ధి చేసే యంత్రాలు, ఫ్యాన్లు, కూలర్లు పనిచేయడం లేదని, ఐసీయూ, అత్యవసర వార్డుల్లో ఏసీలు సరిగా పనిచేయక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వైద్యులు ఆసుపత్రికి కొత్తగా 10 కూలర్లు, 20 ఫ్యాన్లు అవసరమని, వడదెబ్బ ప్రభావాన్ని తగ్గించేందుకు స్ప్రింక్లర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఎంఆర్ఐ స్కానింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, కొన్ని రకాల మందులు ప్రభుత్వ సరఫరాలో లేకపోవడంతో రోగులు బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని వెల్లడించారు. దీనిపై స్పందించిన మేయర్, ఆసుపత్రి అవసరాలను లిఖితపూర్వకంగా అందిస్తే ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. అత్యవసర విభాగాల్లో టవర్ ఏసీలు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఆసుపత్రిలో అన్ని వేళలా వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. తన సందర్శనలో పలువురు వైద్యులు గైర్హాజరైన విషయం గమనించానని, ఇది పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఫోన్ కాల్స్‌కు వైద్యులు స్పందించాలని, ప్రైవేట్ ప్రాక్టీస్ కంటే ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. వడదెబ్బ నివారణకు ఉపయోగపడే ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆసుపత్రితో పాటు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, ప్రత్యేక ఏసీ గదులు, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వార్డుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముస్తాఫా, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ రాజు, వైద్యులు అశోక్, అజయ్, స్వప్నలత తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చీరల పంపిణీ..

**జమ్మికుంట మే 25 ప్రజాతీర్పు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళ సంఘాలలోని సభ్యులకు, సంఘంలో లేని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమం మరో మూడు రోజు లు ఉంటుందని ఆయన తెలిపారు. మహిళలు మీ వార్డులలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు, వార్డు ఆఫీసర్ గోపి భాస్కర్, గుంటి సాయికృష్ణ, సి ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు సరళ, రజిత లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గ మెంబర్షిప్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి మేడ్చల్) మే 25**



మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి నియోజకవర్గ మెంబర్షిప్ ఇన్‌చార్జ్‌గా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే .టీ .రామ రావు కి హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తతో భుజం భుజం కలిపి పనిచేస్తూ, మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానన్నారు. గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే . చంద్రశేఖర్ రావు ఆశయాలు, సంక్షేమ పాలన, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానన్నారు. తెలంగాణ అభివృద్ధి, యువతకు అవకాశాలు, ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి అడుగులో బాధ్యతతో ముందుకు సాగుతానని, కార్యకర్తల అండదండలు మరియు ప్రజల ఆశీర్వాదాలతో మరింత శక్తివంతంగా ప్రజల్లో ఉంటానని స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గంలోని యువత, మహిళలు, పార్టీ అభిమానులు అందరినీ కలుపుకుని ముందుకు సాగుతూ, బీఆర్ఎస్ పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## మర్రివాడలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**మంథని, మే -25(ప్రజాతీర్పు)**

వేసవి కాలంలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని మంథని మున్సిపాలిటి ప్రత్యేక చర్యలు చేపట్టింది. మర్రివాడ ప్రాంతంలో నూతన కరెంట్ బోర్‌తో పాటు సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను సోమవారం ప్రారంభించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో నీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో మర్రివాడ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా నూతన బోర్‌వెల్ ఏర్పాటు చేసి, సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందించేందుకు మున్సిపాలిటి కట్టుబడి పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో అస్వస్థతకు గురైన వ్యక్తి.. 108లో ఆసుపత్రికి తరలింపు

**మంథని, మే-25(ప్రజాతీర్పు)**



మంథని మున్సిపాలిటి పరిధిలోని బోయిన్‌పేటకు చెందిన రాచకొండ నర్సయ్య వయస్సు 51 వ్యక్తిగత పని నిమిత్తం మంథనిలోని కోర్టుకు హాజరై ఇంటికి తిరిగి వచ్చిన అనంతరం తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని నర్సయ్యను మంథనిలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అత్యవసర పరిస్థితిలో సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలట్ ఆకుల మల్లేష్‌లకు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లందు.అభివృద్ధికి 50 కోట్ల నిధులు కేటాయించండి సి.ఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కోరం కనకయ్య వినతి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు ఇల్లందు) మే 25**



ఇల్లందు :పురపాలకం అభివృద్ధికి 50 కోట్ల రూపాయల నిధులు కెటాయించాలని ముఖ్యమంత్రి కి వినతి.ప్రధానంగా పురపాలకంలో అండర్ గ్రౌండ్ డ్రైనెజ్,వాటర్ పైప్ లైన్,నిటి శుద్ధికరణ,పురపాలక శుద్ధికరణకు ఆధునిక పరికరాలు,రోడ్లు, కల్వర్ల ఆధునికరణ, నూతన నిర్మాణాల మంజూరితో పాటు,నిధులు మంజూరి చేయాలని కోరుతూ వినతి.తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్టం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నందు ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారుకలయికలో భాగంగా ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు పురపాలక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తరపునఇచ్చినటువంటి హామీలువారిదృష్టికితీసుకెళ్లారు కాంగ్రెస్ పార్టీ పురపాలక ఎన్నికలలో గెలిచిన తీరును వారికి విన్నవించి పురపాలకం అభివృద్ధి కొరకు 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు.



## మాసాయిపేట్ మండల కేంద్రంలో ఉన్న ధాన్యం కొనుగోలు సెంటర్ ను సందర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

### రెండు రోజుల్లో మొత్తం కొనుగోలు చెయ్యకపోతే రైతులతో ధర్నా చేస్తా.

**(వంజరపు) ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 25**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ని మాసాయిపేట్ మండలం కేంద్రంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పర్యటించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు ఎక్కడ వరకు వచ్చింది అని ఆర్ఐ ధన్సింగ్ అడిగి తెలుసుకున్నారు. రోహిణి కార్తె వచ్చిందని ఇంకా ధాన్యం కొనుగోలు సెంటర్ లోనే ఉందని రైతులు వ్యవసాయ పనులు ఇప్పుడు ప్రారంభించుకునే సమయం ఇంకా రెండు మూడు రోజుల్లో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలని లేనియెడల రైతులతో కలిసి ధర్నా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఇంకా అవసరమైతే ప్రైవేటు టాక్టర్లు గాని డీసీఎం లో గాని తరలించి మన రైతు వేదిక ఇంకెక్కడైనా గోదాము ఉంటే అక్కడికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టి నాగరాజు, గ్రామ అధ్యక్షుడు దుంపల శ్రీనివాస్, రామంతపూర్ మాజీ సర్పంచ్, మండల స్థాయి బి ఆర్ ఎస్ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## తిరుమలపూర్ గ్రామంలో ఘనంగా 'మహిళా వారోత్సవాలు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 25**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా.. 99 రోజుల ప్రణాళికను పురస్కరించుకుని తిరుమలపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 'మహిళా వారోత్సవాల' (ఉమెన్స్ వీక్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కిశోర బాలికలకు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్ హెచ్ బి పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు.న్యూట్రి గార్డెన్స్ పెంచుకోవాలి:ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామంలోని కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు రక్తహీనత (ఎనీమియా) బారిన పడకుండా ఉండాలంటే విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ప్రాంగణాల్లో 'న్యూట్రి గార్డెన్' (పోషకాల తోటలు) ఏర్పాటు చేసుకుని, కూరగాయలను ఆహారంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.అనంతరం ఐసీడీఎస్ సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ.. బాలికల్లో రక్తహీనత నివారణకు సమతుల్య ఆహారం ఎంతో దోహదపడుతుందని వివరించారు. దైనందిన ఆహారంలో మొలకెత్తిన గింజలు, తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను భాగం చేసుకోవాలని అవగాహన కల్పించారు.

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు

ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు లాల్ బి, హరిత, తిరుమల, రమాదేవి, రాజేశ్వరిలతో పాటు అంగన్‌వాడీ ఆయాలు, ఆశా వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలసదనం లోపల 1 కోటి 35 లక్షలతో నిర్మించనున్న అదనపు భవన నిర్మాణంకు భూమి పూజ

**సిద్దిపేట మే 25(ప్రజా తీర్పు ప్రతినిధి ):**




జిల్లా కేంద్రంలోనీ బాలసదనం లోపల 1 కోటి 35 లక్షలతో నిర్మించనున్న అదనపు బాలసదన భవన నిర్మాణంకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి భూ మి పూజ చేశారు. భవన యొక్క మ్యాప్ ను తనికి చేసి మంచి నాణ్యతతో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్మించిన ఈ భవనాన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత కాలంలోపు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు మరియు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. బాలసదనంలోని బాలికలకు సరిపడినని గదులు లేని కారణంగా ఈ అదనపు భవనం నిర్మించినట్లు తెలిపారు.

## సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం కోసం

# వెయ్యి గజాల స్థలం భవన నిర్మాణం

- అర్హులైన సెంట్రింగ్ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు
- ప్రతి కార్మికుడికి గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించేలా చర్యలు

**పటాన్ చేరు, మే 25 (ప్రజాతీర్పు )**



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగానికి కీలకంగా మారిన సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని.. అతి త్వరలో వెయ్యి గజాల స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో నియోజకవర్గస్థాయి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు కార్మికుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనులు చేయాలని కోరారు. సంఘం సభ్యుల కోరిక మేరకు.. అతి త్వరలో వెయ్యి గజాల స్థలంతో పాటు భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రకటించారు. కార్మిక శాఖ అధికారులతో చర్చించి ప్రతి కార్మికుడికి ఆరోగ్య భద్రతను అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి సెంట్రింగ్ కార్మికుడికి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు.. లేనివారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, రాజు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు యాదగిరి, అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సాన్ పల్లి, వడ్ల కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్



**సిద్దిపేట మే 25(ప్రజా తీర్పు ప్రతినిధి )::**

సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. కల్లాల్లో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వడ్ల కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది రైతులు ఇవాళ హరిగోస పడుతున్నారు. ఈ ప్రభుత్వానికి రైతులంటే పట్టింపు లేదు, లెక్కలేదు. యూరియా సరఫరా, కరెంటు, రైతుబంధు ఇవ్వడంలో ఫెయిల్ అయిన ప్రభుత్వం.. ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనడంలో కూడా పూర్తిగా విఫలమైంది. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కాదు, ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి.. ఇలా ఏ ముఖ్యమంత్రి ఉన్నా కూడా రైతులకు ఇంత బాధ, కష్టం ఎన్నడూ రాలేదు. రాష్ట్రంలో కోటి 40 లక్షల టన్నుల దిగుబడి వస్తుంటే.. నిన్నటి దాకా 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇవాళ 70 లక్షల టన్నులే కొంటామంటున్నారు. అంటే మిగతా 70 లక్షల టన్నులు రైతులు దళారులకు అమ్ముకుని నష్టపోవాలా..కొనుగోలు కేంద్రాల్లో తరుగు తీస్తే తోలు తీస్తానని సీఎం రేవంత్ రెడ్డి, కఠిన చర్యలు తీసుకుంటానని మంత్రి ఉత్తమ్ ఏసీ రూముల్లో కూర్చుని డైలాగులు కొడుతున్నారు. నా నియోజకవర్గంలోని నంగనూరు, ఖానాపూర్, ఖాతా, వెంకటాపూర్, నర్మెట, పాలమాకుల, సిద్దిపేట అర్బన్, ఎన్సాన్ పల్లి, మిట్టపల్లి, రావురూకుల రాఘవాపూర్, మల్లారం, సికిందలాపూర్ తదితర గ్రామాల నుంచి రైతులు నాకు ఉదయం నుంచి ఫోన్లు చేస్తున్నారు. మిల్లుల్లో బస్తాకు 43 కిలోలు పెడితేనే దించుకుంటామని మిల్లర్లు రైతులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. దీనివల్ల ఎకరాకు 150 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారు. ఈ విషయాన్ని డీఎస్ఓ దృష్టికి తీసుకెళ్తే మీరు మిల్లర్లతోనే మాట్లాడుకోండి అని బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తున్నారు. ఏ ఒక్క మంత్రి కొనుగోలు కేంద్రాలకు రావడం లేదు. రైతులు మిట్టపల్లి, నంగనూరు, చిన్నకోడూరులో రాస్తారోకోలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనికరం లేదు. రోహిణీ కార్తె వచ్చినా కొనుగోళ్లు కాక వడ్లు కల్లాల్లోనే ముగ్గుతున్నాయి. మూడో వంతు మాత్రమే కొన్నారు, ఇంకా రెండు వంతుల వడ్లు ఆరుబయటే ఉన్నాయి. వర్షాలకు మురుస్తూ వడ్ల కుప్పల మీదనే మెదక్ జిల్లా కొల్చారంలో ఒక రైతు చనిపోయాడు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 10-12 మంది రైతులు కల్లాల్లో ప్రాణాలు విడిచారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో కూర్చుని మిషన్ మోడ్ అని పేపర్ టైగర్ లా డైలాగులు కొడుతున్నాడు. మీ వడ్లు కొనే పద్ధతి చూస్తే నత్తలు కూడా సిగ్గుపడతాయి. మార్చి 22న సిద్దిపేట గడ్డ మీద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వచ్చి 45 రోజుల్లో 9 వేల కోట్లు రైతుబంధు వేస్తా అని సీఎం చెప్పాడు. ఇవాళ్టికి 63 రోజులైంది. ఇంతవరకు రెండు ఎకరాల వారికి తప్ప మిగతా రైతులకు పూర్తి స్థాయిలో రైతుబంధు రాలేదు కొమురెల్లి మల్లన్న, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి, ఏడుపాయల అమ్మవారు, మెదక్ చర్చి.. ఇలా కనబడ్డ దేవుళ్లందరి మీద ఒట్లు పెట్టి రుణమాఫీ చేయకుండా మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్సాన్ పల్లి కేంద్రంలో నెలన్నర రోజుల్లో కేవలం ఆరు లారీలు మాత్రమే వచ్చాయి. వానలకు వడ్లు తడిసి, కింద సీసీ లేక మట్టిలో కలిసిపోయి చెదలు పడుతున్నాయి. లారీలు, సంచులు పంపాలని రైతులు మొత్తుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికి 60 సార్లు ఢిల్లీకి ట్రిప్పులు కొట్టిండు. నీ ఢిల్లీ ట్రిప్పులతో మాకు వచ్చిందేమీ లేదు. ముందు ఢిల్లీ ట్రిప్పులు బంద్ చేసి, కొనుగోలు కేంద్రాలకు లారీల ట్రిప్పులు పెంచు. ఎన్సాన్ పల్లిలో కనకయ్య అనే రైతు కనీసం సంచులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. నీ గారడీ మాటలు బంద్ చేసి, తక్షణమే గన్నీ బ్యాగులు పంపించు. వెంటనే మక్కలు, సన్ ఫ్లవర్, జొన్నలు అమ్మిన రైతులకు ఆ డబ్బులు ఖాతాల్లో జమ చేయాలి. రెండు, మూడు రోజుల్లో వడ్ల కొనుగోళ్లలో వేగం పెంచి, తరుగు లేకుండా కొని, లారీలు, గన్నీ బ్యాగులు పంపకపోతే.. స్వయంగా నేనే వేలాది మంది రైతులను వెంటబెట్టుకుని వెళ్లి నిరవధిక ధర్నా చేపట్టి కలెక్టరేట్ ను దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.



## జిన్నారం మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చేరు, మే 25 (ప్రజాతీర్పు)**

జిన్నారం మున్సిపల్ పరిధిలోని శివనగర్, రాళ్లకత్వ, రాళ్లకత్వ తండా, సోలక్పల్లి, అండూర్, ఇమామ్ నగర్, ఊట్ల, దాదిగూడెం, మంగంపేట, జిన్నారం, జంగంపేట, కొడకంచి, నల్తూరు, కొర్లకుంట వార్డుల్లో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నూతనంగా ఏర్పడిన జిన్నారం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

## నీట్, సీబీఎస్ఈ వివాదాలపై కేంద్రం సమాధానం చెప్పాలి

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 25:**



దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్, సీబీఎస్ఈ పరీక్షల వ్యవహారాల్లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విమర్శించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం కష్టపడి పరీక్షలు రాస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నీట్ పరీక్షల్లో వరుసగా వెలుగుచూస్తున్న పేపర్ లీకులు, అక్రమాలు దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో తీవ్ర అనుమానాలు కలిగిస్తున్నాయని అన్నారు. సీబీఎస్ఈ పరీక్షల రీవ్యాల్యుయేషన్, ఫలితాలపై వస్తున్న ఫిర్యాదులు కూడా విద్యార్థులు, తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటర్ విద్యార్థుల భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే విద్యార్థులకు సమాధానం చెప్పాలని, జరిగిన పరిణామాలపై నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూడకుండా దేశ యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నిస్తే వారిని విమర్శించడం కాకుండా వారి ఆందోళనలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. దేశ యువత భవిష్యత్తుతో ఆటలాడే హక్కు ఎవరికీ లేదని, విద్యార్థుల ఆశలు, వారి కుటుంబాల నమ్మకాలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై యూత్ కాంగ్రెస్ ఆగ్రహం

- ఇందిరా చౌక్‌లో కాంగ్రెస్ నిరసన
- ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దగ్ధం
- పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి – లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం
- డిసిసి అధ్యక్షులు, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 25**



ఎన్డిఏ ప్రభుత్వ పాలనలో రోజురోజుకీ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ ఇందిరా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు ఆటో రిక్షాకు తాడు కట్టి లాగుతూ వినూత్న రీతిలో నిరసన తెలియజేయడంతో పాటు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది, బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడి బతుకు భారమైందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కేంద్రంలోని ఎన్డిఏ నేతృత్వంలోని నరేంద్ర మోడీ సర్కార్ నెల రోజుల్లోనే నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్యులకు మానసిక క్షోభకు గురి చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది నిజంగా సిగ్గుపడవలసిన విషయమని అన్నారు. యూపీఏ హయాంలో బ్యారెల్ ధర ఇంతకంటే ఎక్కువగా ఉన్నప్పటికీ సామాన్యులకు ఆర్థిక భారం పడకుండ ధరలు పెంచలేదని అన్నారు. నేడు అసమర్థ బీజేపీ ప్రభుత్వ పాలనలో రూపాయి విలువ పతనానికి చేరి దానివల్ల పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో, రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఫహద్ అసెంబ్లీ అధ్యక్షులు పంజాల కృపా సాగర్ కార్పొరేషన్ అధ్యక్షులు ఉప్పరి విశాల్ గుర్రం వాసు గౌడ్ కార్పొరేటర్లు వరాల నరసింగం పడాల శ్రీజ అజయ్ గుమ్మడి రాజకుమార్ పర్వతం మల్లేశం నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పులి ఆంజనేయులు గౌడ్ రజిత రెడ్డి కుంభాల రాజ్ కుమార్ అబ్దుల్ రెహమాన్ ఆశిష్ గౌడ్ ఆమేర్ పెంట శేఖర్ ఎట్టం వేణు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మాట తప్పిందా..!

### 5వ... రోజుకు చేరిన వీవోఏల ఆందోళన.

**(జక్కుల రాంబాబు, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం రూరల్) మే 25**

డిమాండ్ల సాధన కోసం వీవోఏలు ధర్నాకు దిగిన సంగతి తెలిసిందే . ఐతే తెలంగాణ ఐకేపీ జేఏసీ పిలుపు మేరకు అశ్వారావుపేట పాత ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి తమ నిరసనను కొనసాగిస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీవోఏలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ మాట ఇచ్చి ఇప్పుడు మాట మరిచిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై వీవోఏలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగంలో మా కష్టం గుర్తించి,వీవోఏల కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, అర్హులైన వీవోఏలకు సీసీలుగా ఉద్యోగోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. భగభగ మండే నిప్పుల కొలిమి ఎండల సైతం లెక్కచేయకుండా, తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళన చేస్తున్న ఐకేపీ వీవోలు.



## బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

### అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**సిద్దిపేట మే 25(ప్రజా తీర్పు ప్రతినిధి ):**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో అర్జిలు మొత్తం 86 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అదే విధంగా ప్రజావాణి పాత పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను 2 వారాల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చేరు, మే 25 (ప్రజాతీర్పు)**

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. వర్షాకాలం ఆరంభమయ్యే సమయం ఆసన్నమైనప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తుందని. అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు ప్రభుత్వానికి మంచిది కాదని వెంటనే కొనుగోళ్ళు ప్రారంభించాలని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం జిన్నారం, సోలక్పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ల అంశంలో ఎదుర్కొంటున్న సమస్యలను రైతులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు వివరించారు. కష్టనష్టాలను ఎదుర్కొని ధాన్యం పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వస్తే.. అధికారుల నిర్లక్ష్యం మూలంగా గత 15 రోజులుగా కొనుగోలు చేయకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు కన్నీటి పర్యంతమయ్యారు. వర్షాలు ఎప్పుడు వస్తాయన్న భయాందోళనతో ప్రతిరోజు ధాన్యాన్ని కాపాడుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల పాటు రాష్ట్రంలోని రైతాంగానికి స్వర్ణయుగం నడిచిందని అన్నారు. రైతుకి రైతుబంధు, రైతు భీమా, సాగునీరు, పండించిన ప్రతి పంటకు మద్దతు ధర, సకాలంలో కొనుగోళ్లు చేయడంతో పాటు వెంటనే డబ్బులు సైతం డిపాజిట్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో వ్యవసాయం అంతంత మాత్రమే ఉందని.. పండించిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మరో వారం రోజుల్లో రుతుపవనాలు ప్రారంభమయ్యే సమయం ఆసన్నమైనప్పటికిని.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులు అలాగే ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అర్థం పడుతుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు ప్రభుత్వానికి మంచిది కాదని ప్రభుత్వానికి సూచించారు. రవాణా, హమాలీలు, గన్ని బ్యాగుల కొరత పేరుతో రైతులను ఇబ్బందులకు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ రోజు నుండే ధాన్య కొనుగోలు చేపట్టాలని జిల్లా పౌరసరఫల శాఖ అధికారికి ఫోన్ లో సూచించారు. రాబోయే రెండు రోజుల్లో నియోజకవర్గంలో రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయడంతోపాటు.. ఇందుకు సంబంధించిన డబ్బులు సైతం డిపాజిట్ చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. లేనిపక్షంలో రైతుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020